# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in  ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం  తెలుగు దిన పత్రిక

సంపుటి : 02  సంచిక : 193  సోమవారం 23- 03 - 2026  పేజిలు : 8  వెల. 2/-

Printed by Guntur, Prakasam, Krishna , Circulated From Guntur, Prakasam, Krishna , Kakinada, Anantapur, NTR, Ongole, Visakapatnam, Eluru, Telangana



రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349



ముఖ్య ప్రకటనలు

మీ ఇంట వివాహాది శుభకార్యములు
మీ పెళ్లిరోజు, పుట్టినరోజు మరియు
మీ వ్యాపార ఇతర కార్యముల కొరకు మా పత్రికలో
అతి తక్కువ ధరలకు ప్రకటనలు వేయబడును.

ఇతర వివరముల కొరకు
క్రైం కౌంటర్ దినపత్రిక ఉమ్మడి రాష్ట్రం కార్యాలయం
సత్తెనపల్లి, ఆంధ్రప్రదేశ్

Ph.No: 98497 07349


# ప్రధాని మోదీ అరుదైన రికార్డ్...



## అభినందనలు తెలిపిన సీఎం



**న్యూఢిల్లీ, మార్చి 22 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** భారత ప్రధాని నరేంద్ర మోదీ సుదీర్ఘకాలం ప్రభుత్వాధిపతిగా పని చేసిన వ్యక్తిగా అరుదైన రికార్డ్ సాధించిన సంగతి తెలిసిందే. ఎలాంటి విరామం లేకుండా 8,931 రోజుల పాటు ప్రభుత్వాధిపతిగా పని చేసి మోదీ ఈ రికార్డును సాధించారు. సిక్కిం మాజీ ముఖ్యమంత్రి పవన్ కుమార్ చామ్లింగ్ పేరిట ఉన్న రికార్డును ప్రధాని మోదీ అధిగమించారు. పవన్ కుమార్ 8,930 రోజుల పాటు సిక్కిం ముఖ్యమంత్రిగా పని చేశారు. ప్రధాని మోదీ ముఖ్యమంత్రి, ప్రధానమంత్రి హోదాలలో 8,931 రోజుల పాటు ప్రభుత్వాధిపతిగా పని చేశారు.ప్రధాని మోదీకి సీఎం చంద్రబాబు అభినందనలు..

సుదీర్ఘకాలం ప్రభుత్వాధిపతిగా పని చేసి అరుదైన రికార్డు సాధించిన ప్రధాని నరేంద్ర మోదీకి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అభినందనలు తెలియజేశారు. ఈ మేరకు ఆదివారం తన ఎక్స్ ఖాతాలో ఓ పోస్టు పెట్టారు. ఆ పోస్టులో.. 'ప్రభుత్వాధిపతిగా 8,931 రోజులు దేశానికి సేవలందించి, సుదీర్ఘకాలం ప్రభుత్వాధిపతిగా పని చేసిన వ్యక్తిగా అరుదైన రికార్డును నెలకొల్పిన ప్రధాని నరేంద్ర మోదీకి హృదయపూర్వక అభినందనలు'.. 'ఈ అసాధారణ విజయం మన దేశ పురోగతి, శ్రేయస్సు పట్ల ఆయనకున్న అంకితభావం, దార్శనిక నాయకత్వం, అవిశ్రాంత కృషిని ప్రతిబింబిస్తుంది. 2047 నాటికి 'వికసిత్ భారత్' సాకారం చేయాలనే ఆయన సంకల్పం మనందరికీ స్ఫూర్తినిస్తూ, భారతదేశాన్ని ఉజ్వల భవిష్యత్తు వైపు నడిపిస్తోంది. దేశాన్ని మరిన్ని ఉన్నత శిఖరాలకు చేర్చే క్రమంలో ఆయనకు ఆయురారోగ్యాలు, శక్తి, విజయం లభించాలని కోరుకుంటున్నాను' అని రాసుకొచ్చారు.




# శత్రువులకు నో ఎంట్రీ..

### ట్రంప్ 48 గంటల డెడ్‌లైన్‌పై స్పందించిన ఇరాన్

**టెహ్రాన్, మార్చి 22 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితుల కారణంగా ప్రపంచ వ్యాప్తంగా ఆయిల్, గ్యాస్ కష్టాలు తీవ్రతరం అయ్యాయి. హోర్ముజ్ జలసంధిలో రాకపోకలు పాక్షికంగా దెబ్బతినటంతో క్రూడ్ ఆయిల్ సంక్షోభం నెలకొంది. ఈ నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హోర్ముజ్ జలసంధి విషయంలో ఇరాన్‌కు 48 గంటల డెడ్‌లైన్ ఇచ్చారు. ఈ డెడ్‌లైన్‌పై ఇరాన్ ఉన్నతాధికారి ఒకరు మాట్లాడుతూ.. 'మా శత్రుదేశాలకు మాత్రమే హోర్ముజ్ జలసంధిని మూసి వేశాము. మిగిలిన దేశాలు హోర్ముజ్ మీదుగా వెళ్లాలంటే భద్రతపై ఇరాన్ అధికారులను సంప్రదించవచ్చు' అని అన్నారు. ఇంతకీ ట్రంప్ ఎమన్నారంటే.. హోర్ముజ్ జలసంధిని 48 గంటల్లోగా పునరుద్ధరించాలని, లేదంటే ఇరాన్ విద్యుత్ కేంద్రాలను నేలమట్టం చేస్తామని ఇరాన్‌కు ట్రంప్ వార్నింగ్ ఇచ్చారు. అతిపెద్ద కేంద్రం నుంచే ఈ దాడులు మొదలవుతాయని ట్రంప్ స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన తన సొంత సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ 'ది ట్రూత్'లో శనివారం ఓ పోస్టు పెట్టారు.

**ఎఫ్ 15 ఫైటర్ జెట్‌ను కూల్చేసిన ఇరాన్**

హోర్ముజ్ ఐల్యాండ్‌లో శత్రువులకు సంబంధించిన ఎఫ్ 15 ఫైటర్ జెట్‌ను కూల్చేశామని ఇరాన్ తెలిపింది. ఆదివారం టెహ్రాన్ టైమ్స్ ఇందుకు సంబంధించిన ఓ వీడియోను ఎక్స్ ఖాతాలో విడుదల చేసింది. 29 సెకన్ల ఆ వీడియోలో ఇరాన్ దళాలు హోర్ముజ్ ఐల్యాండ్‌పై ఎఫ్ 15 ఫైటర్ జెట్‌ను గుర్తించి పేల్చిసిన దృశ్యాలు ఉన్నాయి. అయితే, ఆ ఫైటర్ జెట్ అమెరికాకు చెందినది లేదా ఇజ్రాయెల్‌కు చెందినదా అన్నది తెలియరాలేదు. ఇరాన్ కూడా దీనిపై క్లారిటీ ఇవ్వలేదు.

# చంద్రబాబు సీఎం కావడం ఏపీ ప్రజల అదృష్టం: కేంద్ర మంత్రి కుమారస్వామి



**మార్చి 22 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** చంద్రబాబు నాయుడు వంటి దార్శనికుడు ముఖ్యమంత్రిగా ఉండడం ఏపీ ప్రజలు చేసుకున్న అదృష్టమని కేంద్ర మంత్రి కుమారస్వామి పేర్కొన్నారు. సోమవారం ఉదయం అనకాపల్లి జిల్లా నక్కపల్లిలో జరగనున్న స్టీల్ ప్లాంట్ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొనేందుకు కుమారస్వామి విశాఖపట్నం ఎయిర్‌పోర్ట్‌కు చేరుకున్నారు. విశాఖ విమానాశ్రయానికి చేరుకున్న కేంద్ర మంత్రి కుమారస్వామికి బీజేపీ నాయకులు, అభిమానులు ఘన స్వాగతం పలికారు
ఈ సందర్భంగా కుమారస్వామి మాట్లాడుతూ.. ఏపీ సీఎం చంద్రబాబుపై ప్రశంసలు కురిపించారు. ఇండియాలోనే అతిపెద్ద స్టీల్ ప్లాంట్‌కు సోమవారం శంకుస్థాపన చేయబోతున్నామని, సీఎం చంద్రబాబు నాయుడు కృషికి, చిత్తశుద్ధికి ఇది నిదర్శనమని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఎంతో అదృష్టవంతులని అన్నారు. విమానాశ్రయం నుంచి రోడ్డు మార్గాన విశాఖ స్టీల్‌ప్లాంట్ హిల్‌టాప్ గెస్ట్‌హౌస్‌కు చేరుకోనున్న కుమారస్వామి రాత్రికి అక్కడే బస చేయనున్నారు. సోమవారం ఉదయం సీఎం చంద్రబాబుతో కలిసి స్టీల్ ప్లాంట్ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొంటారు అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలంలో ఆర్సెలార్ మిట్టల్-నిప్పన్ స్టీల్ కంపెనీలు సంయుక్తంగా రూ.1,47,162 కోట్ల పెట్టుబడితో స్టీల్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయబోతున్నాయి లక్సెంబర్గ్‌కు చెందిన ఆర్సెలార్ మిట్టల్, జపాన్‌కు చెందిన నిప్పన్ స్టీల్ కంపెనీలు (ఏఎంఎన్ఎస్) ఈ భారీ ఉ

2లో

# నెల్లూరుకి మరో భారీ పరిశ్రమ: ఎంపీ వేమిరెడ్డి



**నెల్లూరు, మార్చి 22 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** త్వరలోనే నెల్లూరుకి భారీ పరిశ్రమ రాబోతోందని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ పరిశ్రమ ద్వారా నెల్లూరు రూరల్‌లో ఉద్యోగ అవకాశాలు రానున్నాయని పేర్కొన్నారు. ఈరోజు(ఆదివారం) నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనుల్లో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వంలో యువతకు భారీగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. నెల్లూరులో చాలా అభివృద్ధి పనులు చేపట్టామని పేర్కొన్నారు. అభివృద్ధి పనులను పూర్తి చేయడంలో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి స్టైలే వేరని ప్రశంసించారు. ఈరోజు పడారుపల్లిలో అభివృద్ధి పనుల్లో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు. పడారుపల్లిలో జరిగిన ఈ అభివృద్ధి కార్యక్రమానికి వేలాది మంది ప్రజలు హాజరయ్యారు. ఈ ప్రాంతంలో తిరునాళ్ల వాతావరణాన్ని తలపించేలా టీడీపీ నేత గిరిధర్ రెడ్డి ఏర్పాట్లు చేశారు. కూటమి ప్రభుత్వంలో నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అభివృద్ధి పనుల జాతర ప్రారంభమైందని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.613 కోట్ల విలువైన అభివృద్ధి పనులు చేశామని వెల్లడించారు. చాలావరకు

2లో



# 100కు పైగా సీట్లతో కేరళలో గెలుపు మాదే: కాంగ్రెస్

**తిరువనంతపురం, మార్చి 22 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** అసెంబ్లీ ఎన్నికల వేళ కేరళ రాజకీయాలు వేడెక్కుతున్నాయి. బీజేపీకి కాంగ్రెస్, రాహుల్ గాంధీ బి-టీమ్ అంటూ కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ చేసిన ఆరోపణలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండించింది. ఏజెన్సీల నుంచి ఉపశమనం పొందిన విజయన్ ఎలా రాహుల్‌ను ప్రశ్నిస్తారని ఆ పార్టీ సీనియర్ నేత కేసీ వేణుగోపాల్ ప్రశ్నించారు. ఆదివారంనాడిక్కడ మీడియాతో ఆయన

2లో



# మంత్రులతో మోదీ కీలక భేటీ

**న్యూఢిల్లీ, మార్చి 22 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** పశ్చిమాసియాలో ఉద్రిక్తతల వేళ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సీనియర్ మంత్రులతో కీలక భేటీ నిర్వహించనున్నారు. ప్రధానంగా కీలక రంగాలైన పెట్రోలియం, విద్యుత్, ఎరువుల పరిస్థితిపై ఈ భేటీలో సమీక్షించనున్నట్టు అధికార వర్గాలు తెలిపాయి. అతర్జాతీయ సరఫరా గొలుసులో ఏర్పడిన అంతరాయాల నేపథ్యంలో ఈ సమీక్షా సమీవేశాన్ని ఏర్పాటు చేస్తున్నట్టు పేర్కొన్నాయి.దేశవ్యాప్తంగా ఎలాంటి అంతరాయం లేకుండా ఇంధనం సరఫరా జరగడం, సరకుల రవాణాలో ఇబ్బందులు లేకుండా చూడటంపై ఈ సమావేశం ప్రధానంగా దృష్టి సారించనున్నట్టు చెబుతున్నారు. వినియోగదారులు, పరిశ్రమల ప్రయోజనాలకు కాపాడేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని ఆ వర్గాలు వెల్లడించాయి.
పశ్చిమాసియాలో ఘర్షణలతో ఇంధన సంక్షోభ తలెత్తిందని ప్రధాని మోదీ ఈనెల 12న పేర్కొన్నారు. ఇది భారత్‌కు కీలక

2లో

# చంద్రబాబు సీఎం కావడం ఏపీ ప్రజల అదృష్టం: కేంద్ర మంత్రి కుమారస్వామి

క్కు పరిశ్రమ ఏర్పాటుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. మొదటి దశలో 7.3 మిలియన్ టన్నులు, రెండో దశలో 10.5 మిలియన్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యంతో పనులు చేపట్టనున్నారు. 2029 నాటికి ఉత్పత్తిని ప్రారంభించాలని భావిస్తున్నారు. ఈ పరిశ్రమ ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా 60 వేల నుంచి 65 వేల మందికి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కలగనున్నాయి.

## నెల్లూరుకి మరో భారీ పరిశ్రమ: ఎంపీ వేమిరెడ్డి

ఈ పనులు పూర్తి అయ్యాయని తెలిపారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో రూ.27కోట్లతో 240 అభివృద్ధి పనులు పూర్తి చేశామని ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి స్పష్టం చేశారు. అభివృద్ధి పనుల జాతర ఇంకా కొనసాగుతోందని, ఈ పనులను టీడీపీ నేత గిరిధర్ రెడ్డి దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారని చెప్పుకొచ్చారు. అభివృద్ధి పనుల విషయంలో గిరిధర్ రెడ్డి కృషి చాలా ఉందని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. అన్ని ప్రాంతాల్లోనూ ఒకేసారి ప్రజలతో ప్రారంభోత్సవాలు చేస్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో అభివృద్ధి పనుల ప్రాధాన్యం పెరిగిందని వివరించారు. ఈ నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు.

# 100కు పైగా సీట్లతో కేరళలో గెలుపు మాదే: కాంగ్రెస్

మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, బీజేపీ కార్పొరేట్ ప్రయోజనాలపై నిరంతరం పార్లమెంటులో రాహుల్ గాంధీ నిలదీస్తూనే ఉన్నారని చెప్పారు. బీజేపీకి, ఎల్‌డీఎఫ్ సారథ్యంలోని కమ్యూనిస్టు పార్టీకి మధ్య అవగాహన ఉండే అవకాశం ఉందన్నారు. ఇందువల్లే పినరయి విజయన్ ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. కేరళలో కాంగ్రెస్ సారథ్యంలోని యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ (యూడీఎఫ్)కు అనుకూలంగా గాలులు వీస్తున్నారు. పదేళ్లుగా ఎల్‌డీఎఫ్‌కు అధికారం ఇచ్చినది చాలని ప్రజలు చాలా స్పష్టమైన అవగాహనతో ఉన్నారు. రాబోయే ఎన్నికల్లో యూడీఎఫ్ 100కు పైగా సీట్లలో గెలుస్తుంది' అని వేణుగోపాల్ ధీమా వ్యక్తం చేశారు.

నరేంద్ర మోదీ వైఫల్యాలను ప్రతిక్షణం రాహుల్ గాంధీ ఎండగడుతున్నారని, ఆ విషయం దేశ ప్రజలందరీ తెలుసునని వేణుగోపాల్ అన్నారు. అలాంటి రాహుల్‌పై పినరయి ఆరోపణలు ఆయన దయనీయ పరిస్థితిని చాటుతున్నాయని ఆక్షేపణ తెలిపారు. యూడీపీ గెలుపు తథ్యమని తెలియడం వల్లే సీఎం ఆరోపణలకు దిగుతున్నారని అన్నారు. 140 మంది సభ్యుల కేరళ అసెంబ్లీకి ఒకే విడతలో ఏప్రిల్ 9న పోలింగ్ జరుగనుంది. మే 4న ఫలితాలు వెలువడతాయి.

# పశ్చిమాసియాలో ఉద్రిక్తతల వేళ మంత్రులతో మోదీ కీలక భేటీ

పరీక్షగా మారినందున, పరిస్థితులను ఓర్పు, ప్రజాచైతన్యంలో ఎదుర్కోవాలని అభిప్రాయపడ్డారు. ఇంతర్జాతీయ సరఫరా గెలుసులో ఎలాంటి అంతరాయం లేకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందన్నారు. పశ్చిమాసియాలో ఘర్షణలు మొదలైనప్పటి నుంచి ప్రస్తుత పరిస్థితిపై ఇజ్రాయెల్, ఇరాన్‌తో పాటు సౌదీ అరేబియా, యూఏఈ, ఖతార్, బహ్రెయిన్, కువైట్, జోర్డాన్, ఫ్రాన్, మలేసియా నాయకులతో మోదీ సంప్రదింపులు సాగిస్తున్నారు.

# వధూవరులకు ఆశీర్వాదాలు అందించిన ఎమ్మెల్యే ప్రవీణ్





**క్రైం కౌంటర్ కోటేశ్వరరావు పెద్దకూరపాడు నియోజకవర్గం :** గుంటూరులో జరిగిన అచ్చంపేట మండలం కోనూరు గ్రామ నాయకులు చింతపల్లి వెంకట కోటేశ్వరరావు కుమారుడి వివాహ రిసెప్షన్ కార్యక్రమాన్ని హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్

# ఇరిగేషన్ శాఖ అధికారులతో సమీక్ష పాల్గొన్న ఎమ్మెల్యే ప్రవీణ్





**క్రైం కౌంటర్ కోటేశ్వరరావు పెద్దకూరపాడు నియోజకవర్గం :** పెదకూరపాడు నియోజకవర్గంలో సాగునీటి సరఫరా, కాలువల నిర్వహణ, లిఫ్ట్ ఇరిగేషన్ పథకాల పనితీరుపై ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ఇరిగేషన్ శాఖ అధికారులతో విస్తృత స్థాయి సమీక్ష సమావేశం ఆదివారం నిర్వహించారు.

ఈ సమావేశంలో డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్‌లు, సంబంధిత అధికారులు పాల్గొని ప్రస్తుత పరిస్థితులపై సమగ్రంగా చర్చించారు.

నియోజకవర్గ క్యాంపు కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సమయానికి సాగునీరు అందించడం ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

ప్రతి ఎకరాకు నీరు అందేలా క్రమబద్ధమైన పంపిణీ విధానం అమలు చేయాలని అధికారులను ఆదేశించారు.

కాలువల్లో పేరుకుపోయిన పూడిక వల్ల నీటి ప్రవాహం తగ్గిపోతున్న నేపథ్యంలో, పూడిక తొలగింపు పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని తెలిపారు.

ప్రధాన కాలువలు, ఉపకాలువలు, డిస్ట్రిబ్యూటరీలు అన్నింటినీ శుభ్రపరచి నీటి ప్రవాహం సాఫీగా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

లిఫ్ట్ ఇరిగేషన్ స్కీముల పనితీరుపై ప్రత్యేకంగా దృష్టి సారించి పనిచేయని మోటార్లు, విద్యుత్ సమస్యలు, యాంత్రిక లోపాలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు.

అవసరమైన చోట మరమ్మతులు, ఆధునీకరణ పనులు చేపట్టి రైతులకు నిరంతర సాగునీటి సరఫరా ఉండేలా చూడాలని చెప్పారు.

రైతుల అవసరాలు, పంటల పరిస్థితులు, నీటి లభ్యత వంటి అంశాలను పరిగణలోకి తీసుకుని ప్రణాళికాబద్ధంగా నీటి నిర్వహణ చేపట్టాలని తెలిపారు.

సమన్వయంతో పనిచేసి గరిష్ట ప్రయోజనం రైతులకు అందించాలని సూచించారు.

అలాగే, రైతుల నుంచి వచ్చే ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించే విధంగా అధికారులు ఫీల్డ్ స్థాయిలో అందుబాటులో ఉండాలని, ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేసేలా కృషి చేయాలని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

రైతుల అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం కట్టుబడి పని చేస్తోందని, రైతుల సంక్షేమానికి అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ తెలిపారు.

రైతు సంతోషంగా ఉంటేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

# మట్టి ఖర్చులకు 15000 ఆర్థిక సహాయం అందించిన తెదేపా నేతలు

**క్రైం కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం :** ఆదివారం పెదకూరపాడు మండలం గారపాడు గ్రామ తెలుగుదేశం పార్టీ కార్యకర్త సామల శ్రీనివాసరావు మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి మట్టి ఖర్చుల నిమిత్తం రూ 15,000 ఆర్థిక సహాయం అందించిన పెదకూరపాడు మండల పార్టీ అధ్యక్షులు ఏటుకూరి బ్రహ్మయ్య 5000, మాజీ మండల పార్టీ అధ్యక్షులు ఆర్తిమల్ల రమేష్ 5000, పెదకూరపాడు నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షులు మక్కెన సాగర్ 5000 ఈ కార్యక్రమం లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ గుడిపూడి చిన్న రాజు , పెదకూరపాడు తెలుగుదేశం పార్టీ నాయకులు అంద్ర ప్రసాద్ , పెదకూరపాడు మండల పార్టీ ఉపాధ్యక్షులు పెనుముచ్చు రమేష్ ,గారపాడు గ్రామ పార్టీ ప్రెసిడెంట్ పొదిలి కోటేశ్వరరావు ,హుస్సేనగరం గ్రామ నాయకులు



నెల్లూరి మల్లికార్జునరావు మరియు గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ప్రవీణ్ నీ సత్కరించిన ముంతాజ్ కరిముల్లా దంపతులు





**క్రైంకౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ :** నిన్న రాత్రి రంజాన్ పండుగ సందర్భంగా పెదకూరపాడు గ్రామానికి చెందిన పల్నాడు జిల్లా ముస్లిం మహిళా నేత షేక్ ముంతాజ్ ఆహ్వానం మేరకు వారి గృహానికి విందుకు హాజరై వారి కుటుంబానికి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ ఆయన సతీమణి లావణ్య. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఏటుకూరి బ్రహ్మయ్య, సీనియర్ నాయకులు పెదకూరపాడు మాజీ మండల అధ్యక్షులు, అర్తిమల్ల రమేష్, నీటి సంఘం అధ్యక్షులు వడ్లమూడి అప్పారావు, హాస్పటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ అండ ప్రసాద్, యువ నాయకులు బ్రహ్మయ్య తనయుడు పెదకూరపాడు మండల యువ నాయకులు ఏటుకూరి అరవింద బాబు, తెలుగు యువత నాయకులు గల్లా శివ నాగరాజు, రాష్ట్ర చిన్న తరహా పరిశ్రమల శాఖ డైరెక్టర్ గుడిపూడి చిన్నరాజు, ముంతాజ్ కుటుంబ సభ్యులు ఆమె భర్త కరిముల్లా, కుమారుడు సాదిక్, మైనార్టీ నాయకులు పెదకూరపాడు గ్రామ మాజీ ఉప సర్పంచ్ మస్తాన్ షరీఫ్, దిలీప్, ముంతాజ్ తమ్ముడు హుస్సేన్ బాబా థియేటర్ ఓనర్ సినిమా హాల్ జానీ, మరియు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు ఈ సందర్భంగా ముంతాజ్ కరిముల్లా దంపతులు బొకేతో ఎమ్మెల్యే కి స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు .

# రాజమండ్రి కల్తీ పాల ఘటనలో పెరిగిన మృతుల సంఖ్య

**రాజమండ్రి, మార్చి 22 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** రాజమండ్రి కల్తీ పాల ఘటనలో మరణించిన వారి సంఖ్య రోజు రోజుకు పెరుగుతోంది. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరొకరు మృతి చెందారు. స్థానిక రాజేంద్రనగర్ ప్రాంతానికి చెందిన పిచ్చుక నాగేశ్వరరావు (72) శనివారం అర్ధరాత్రి మరణించారు. దీంతో కల్తీ పాల ఘటనతో మరణించిన వారి సంఖ్య 16కు చేరింది. కల్తీ పాలు తాగి తీవ్ర అస్వస్థతకు గురైన నాగేశ్వరరావు కిడ్నీలు రెండు పాడయ్యాయి. వెంటిలేటర్ మీద చికిత్స పొందుతూ అతడు మరణించారు. ఈ ఘటనలో ఇద్దరు చిన్నారులు సహా మరొక వ్యక్తి ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఏడాది ఫిబ్రవరి 16వ తేదీన రాజమండ్రిలో కల్తీ పాలు ఘటన చోటు చేసుకుంది. పాలలో ఇథిలీన్ గ్లైకాల్ అనే అత్యంత విషపూరిత రసాయనం కలిసినట్లు అధికారులు నిర్ధారించారు. పాలను నిల్వ చేసే ఫ్రిజర్‌లో ఈ ఇథిలీన్ గ్లైకాల్ లీక్ అయ్యి.. పాల క్యాన్లలో కలవడం వల్లే ఈ ఘోరం జరిగిందని పోలీసుల దర్యాప్తులో బహిర్గతమైంది. ఈ పాలు తాగిన వారిలో వృద్ధులు, చిన్నారులు అధికంగా ఉన్నారు. ఈ కల్తీ పాల ఘటనలో 64 ఏళ్ల కొండబాబు మాత్రమే కోలుకున్నారు. ఈ కల్తీ పాలు తాగిన వారిలో అనూరియా, అక్యూట రీనల్ ఫెయిల్యూర్ తదితర లక్షణాలు కనిపించాయి.



ఈ ఘటనతో తీవ్ర అనారోగ్యం పాలైన వారు వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. వారికి ప్రభుత్వం ఉచితంగా వైద్యం అందిస్తుంది. ఈ ఘటనలో పాల వ్యాపారి ఎ. గణేశ్వరరావును ఇప్పటికే పోలీసులు అరెస్ట్ చేశారు. అతడిపై పలు సెక్షన్ల కింద పోలీసులు కేసులు నమోదు చేశారు.

క్రైం కౌంటర్ గుంటూరు

# మదర్ థెరీసా జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ కుక్కమూడి ప్రసాద్‌కు ఘన సన్మానం

## ముటుకూరు ఏఈఎల్సీ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సత్కారం.




**క్రైమ్ కౌంటర్ : దుర్గి–** దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు, పల్నాడు జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ మరియు మదర్ థెరీసా జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ కుక్కమూడి ప్రసాద్‌ను ఆదివారం ముటుకూరు గ్రామంలోని ఆంధ్ర ఇవాంజిలికల్ క్రీస్తు లూథరన్ (ఏఈఎల్సీ) దేవాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వెస్ట్ గుంటూరు సినడ్ ఎక్స్ యాక్టింగ్ బిషప్, ముటుకూరు సంఘ కాపరి పాస్టర్ రెవరెండ్ కటికల యేసుదానం, మరియమ్మలు మాట్లాడుతూ 2026 మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మార్కాపురంలో గ్లోబల్ హెల్ప్ ఫౌండేషన్ వారు ప్రసాద్ అందించిన సామాజిక సేవలను గుర్తించి 'మదర్ థెరీసా జాతీయ సర్వీస్ అవార్డు'తో గౌరవించడం మన గ్రామానికి,సంఘానికి గర్వకారణమని కొనియాడారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఎక్స్ సీనియర్ డెలికేట్ మాచర్ల సామేలు మాట్లాడుతూ ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అనే మదర్ థెరీసా ఆశయాలతో ప్రసాద్ చేస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ కుక్కమూడి ప్రదీప్ కుమార్,ముటుకూరు జడ్పీ హైస్కూల్ చైర్మన్ కుక్కమూడి మరియదాసు, ఏఈఎల్సీ చర్చి డెలిగేట్ మాచర్ల యేసయ్య,ఆల్టర్నేట్ డెలిగేట్ మాచర్ల జార్జి, పిసిసి మెంబర్లు పులిమెల అచ్చయ్య (సిద్ధూ),మాచర్ల ఆనందరావు(నందు), మాచర్ల లూకయ్య, కుక్కమూడి యల్లమంద, కుక్కమూడి రత్నం, ఆదిరాల దానయ్య, గుత్తి వందనం తదితరులు ప్రసంగించి ప్రసాద్‌ను శాలువాలతో సత్కరించారు. సన్మాన గ్రహీత డాక్టర్ ప్రసాద్ మాట్లాడుతూ తనపై చూపిస్తున్న ఈ అభిమానం,సత్కారం తనపై బాధ్యతను మరింత పెంచిందని, సమాజ సేవలో మరింత ఉత్సాహంగా ముందుకెళ్తానని తెలిపారు. తనను గౌరవించిన పాస్టర్ కటికల యేసుదానం దంపతులకు, సంఘ పెద్దలకు, బంధుమిత్రులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు,కుల పెద్దలు, స్త్రీలసమాజ సభ్యులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


# నూతన గృహప్రవేశాన్ని హాజరైన ఎమ్మెల్యే ప్రవీణ్





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం :** ఆదివారం అమరావతి మండలం లింగాపురం గ్రామ నాయకులు పతకమూరి కోటేశ్వరరావు అల్లుడు చుండు శ్రీనివాసరావు నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరై వారికి శుభాకాంక్షలు తెలిపిన పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ . ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# రేణుక అంకమ్మ చల్లగా చూడమ్మా





**క్రైంకౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం :** పాడిపంటలతో, అభివృద్ధి సంక్షేమంలో పెద్దకూరపాడు ప్రగతి పథంలో ఉండేలా ఆశీర్వదించమ్మా అంటూ రేణుక అంకమ్మకు భక్తులు ప్రణమిల్లారు... యాదవ కులస్తుల ఆరాధ్య దైవం రేణుక అంకమ్మ తల్లి కొలుపుల మహోత్సవం ఆదివారం ఘనంగా ముగిసింది. పెదకూరపాడు మండల టిడిపి మాజీ అధ్యక్షుడు అర్తిమల్ల రమేష్ రేణుక అంకమ్మ తల్లిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా యాదవ యూత్ ఆధ్వర్యంలో రమేష్ ని దుశాలవాతో ఘనంగా సత్కరించారుఉపసర్పంచ్ జాగర్లమూడి రఘు ఉన్నారు

# రీవేరా బీచ్ వద్ద శక్తి యాప్, డ్రగ్స్ ప్రమాదాలపై పోలీసుల చైతన్యం







**చీరాల, మార్చి 22 (క్రైమ్ కౌంటర్):** చీరాల డీఎస్పీ మోయిన్ సూచనలతో రూరల్ సీఐ శేషగిరిరావు ఆధ్వర్యంలో వేటపాలెం మండలంలోని రీవేరా బీచ్ ప్రాంతంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.


ఈ కార్యక్రమంలో వేటపాలెం ఎస్సై జనార్ధన్, శక్తి టీం ఎస్సై హరిబాబు, కానిస్టేబుల్ కే. సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. శక్తి యాప్ వినియోగం, మాదకద్రవ్యాల ప్రమాదాలు, "డ్రగ్స్ వద్దు బ్రో" ప్రచార కార్యక్రమం మరియు పోక్సో చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా కానిస్టేబుల్ సుబ్బారావు మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో, వేధింపులు లేదా ప్రమాదాల సమయంలో తక్షణ సహాయం పొందేందుకు శక్తి యాప్ ఎంతో ఉపయోగకరమని విద్యార్థులకు వివరించారు.

అదేవిధంగా "డ్రగ్స్ వద్దు బ్రో" ప్రచారం ద్వారా మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలను వివరించారు. నేటి యువతలో పెరుగుతున్న డ్రగ్స్ వినియోగం వారి చదువు, ఆరోగ్యం, భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతుందని హెచ్చరించారు.

వేటపాలెం మండలంలో డ్రగ్స్‌పై నిఘాను మరింత బలోపేతం చేయనున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో చీరాల సబ్‌డివిజన్ శక్తి టీం ఇన్‌చార్జి ఎస్సై హరిబాబు, కానిస్టేబుల్ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# వాహన తనిఖీలు నిర్వహించిన పోలీసులు



**వేటపాలెం మార్చి 22, 2026(క్రైమ్ కౌంటర్):** వేటపాలెం మండలం పరిధిలోని రోశయ్య కాలనీ రహదారిలో టూ టౌన్ సీఐ బి. అశోక్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు విస్తృతంగా వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా రహదారిపై ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనాలను ఆపి క్షుణ్ణంగా పరిశీలించారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిని గుర్తించేందుకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. అదేవిధంగా వాహనదారుల వద్ద డ్రైవింగ్ లైసెన్స్, వాహనానికి సంబంధించిన ధ్రువీకరణ పత్రాలు ఉన్నాయా లేదా అన్న విషయాలను పరిశీలించారు. ఓవర్ స్పీడ్‌గా వాహనాలు నడపడం, హెల్మెట్ లేకుండా ప్రయాణించడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించారు. మైనర్లు వాహనాలు నడపరాదని హెచ్చరించడంతో పాటు, వాహనం నడుపుతూ సెల్‌ఫోన్‌లో మాట్లాడకూడదని సూచించారు. ప్రజల భద్రత దృష్ట్యా ఈ తనిఖీలు నిర్వహిస్తున్నామని సీఐ అశోక్ కుమార్ తెలిపారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, లేకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

# రబీ.. భళా! లక్ష్యాన్ని మించిన సాగు విస్తీర్ణం

### సాగు అంచనా 20.79లక్షల హెక్టార్లు
### సాగయ్యింది.. 27.36 లక్షల హెక్టార్లు
### ఆశాజనకంగా పంట ఉత్పత్తులు
### ప్రత్యామ్నాయ పంటలపై రైతుల దృష్టి



**మార్చి 22 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** రాష్ట్రంలో రబీ సాగు ఆశాజనకంగా ఉంది. లక్ష్యాన్ని మించి అధిక విస్తీర్ణంలో పంటలు సాగయ్యాయి. 2025–26 రబీ సీజన్‌లో 20.79లక్షల హెక్టార్లలో 22 రకాల వ్యవసాయ పంటలు సాగవుతాయని అధికారులు అంచనా వేశారు. ఇప్పటి వరకు 27.36లక్షల హెక్టార్లలో ఆయా పంటలు సాగయ్యాయి. తాజా గణాంకాల ప్రకారం 138్న విస్తీర్ణంలో పంటలు వేశారు. ఈ సీజన్‌లో (గత నవంబరులో) మొంథా, దిత్వా తుఫాన్లతో భారీ వర్షాలు కురిసినా.. రబీ పంటలకు చెప్పుకోదగ్గ స్థాయిలో నష్టం జరగలేదు. భూమిలో తేమ, ఉపరితలంలో పొడి వాతావరణం, పంటలకు కలిసొచ్చాయి. ఇప్పటి వరకు ఉత్పత్తులు కూడా ఆశాజనకంగానే ఉన్నాయని అధికారులు చెప్తున్నారు. వాస్తవంగా 2025 ఖర?ఫలో 31.21లక్షల హెక్టార్ల సాధారణ సాగులో 29.16లక్షల హెక్టార్లలోనే(93్న) పంటలు పడ్డాయి. కానీ 2025–26 రబీ సీజన్‌లో లక్ష్యాన్ని మించి 6.57లక్షల హెక్టార్లలో అదనంగా పంటలు సాగయ్యాయి. 2024–25 రబీలో కేవలం 18.51లక్షల హెక్టార్లలో పంటలు వేశారు ఇప్పుడు గతం కన్నా మిన్నగా రబీ సాగు కావడం విశేషం. ఈ సీజన్‌లో అత్యధికంగా దాళ్వా వరి 9.15లక్షల హెక్టార్లలో సాగైంది. జొన్న, మొక్కజొన్న, ఇతర చిరుధాన్యాల పంటలు 6.40లక్షల హెక్టార్లు, శనగ(బెంగాలీగ్రామ్) 4.11లక్షల హెక్టార్లతో కలిపి అపరాల పంటలు 9.15లక్షల హెక్టార్లు, వేరుశనగ, ఇతర నూనె గింజలు 1.35, పొగాకు 1.14 హెక్టార్లలో సాగయ్యాయి. కాలువల చివరి ప్రాంతాలతో సహా కృష్ణా, గోదావరి డెల్టాల్లో సాగునీరు సకాలంలో అందడంతో దాళ్వా వరి పుష్కలంగా పండింది. కొందరు రైతులు మొక్కజొన్న సాగు వైపు మొగ్గు చూపారు. కాగా అర్ధ గణాంక శాఖ జనవరి 12న విడుదల చేసిన రెండో ముందస్తు అంచనా ప్రకారం రబీలో వరి ధాన్యం హెక్టారుకు 7,078 కిలోలు, మొక్కజొన్న 8,319, జొన్న 3,755, శనగ 1,159, మినుము 1,229, వేరుశనగ 2,481, పొగాకు 2,275 కిలోలు దిగుబడి వస్తుందని దిగుబడి అంచనా వేశారు.

# కూటమిదీ అప్పుల బాటే!

**గత రెండు బడ్జెట్లలో రూ.లక్ష కోట్ల రుణాలు**
**బడ్జెట్ అంచనాకు మించి ఖర్చు చేసిన ఫలితం**
**అప్పులను రెవెన్యూ ఖర్చులకు వాడిన వైసీపీ**
**వారసత్వంగా కూటమికి వేలకోట్ల అప్పులు, వడ్డీలు**
**అయినా, ఖర్చుల్లో ఏ మాత్రం తగ్గని దూకుడు**
**మరో 1.25 లక్షల కోట్ల రుణాలకు గ్యారంటీలు**
**ఆదాయంలో మాత్రం ఎదుగూబొదుగూ లేదు**
**ఖర్చులపై నియంత్ర ణలేదు**
**11 నెలలకే 183 శాతానికి రెవెన్యూ లోటు**



**మార్చి 22 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** బడ్జెట్లో కూటమి ప్రభుత్వం వేసే అప్పుల అంచనా ఒకటి. వాస్తవంలో కనిపించే దృశ్యం మాత్రం దీనికి పూర్తి భిన్నం. కూటమి ప్రభుత్వం ఇప్పటివరకు రెండు బడ్జెట్లు అమలు చేసింది. ఏ బడ్జెట్ అంచనాల్లోనూ అప్పులు రూ.లక్ష కోట్లు చూపించలేదు. కానీ, వాస్తవానికి ఈ రెండేళ్లు కూడా బడ్జెట్ అప్పులే రూ.లక్ష కోట్లు దాటాయి. 2024-25లో రూ లక్షా ఐదువేల కోట్లు, 2025-26లో మార్చి 18వ తేదీ నాటికి రూ.లక్షా నాలుగు వేల కోట్లు అప్పులు చేశారు. మార్చి ముగిసేలోపు ఇవి మరింత పెరగొచ్చు. రెండేళ్లలో ప్రభుత్వం చేసిన బడ్జెట్ అప్పులే రూ.2 లక్షల 9 వేల కోట్లు ఉన్నాయి. ఇవి కాకుండా ఈ రెండేళ్లలో రూ.1.25 లక్షల కోట్లకు గ్యారంటీలు ఇచ్చింది. వీటిలో సగానికి పైగా తెచ్చి వాడారు. వీటిని బడ్జెట్లో చూపకపోయినా, కాగ్ కు సమర్పించకపోయినా చెల్లించాల్సింది ప్రభుత్వమే. తెచ్చిన అప్పులను తిరిగి ఖజానాకు డబ్బు తెచ్చిపెట్టే మూలధన వ్యయంపై ఖర్చు చేస్తే ఎలాంటి ఆందోళనా అక్కర్లేదు. కానీ ఇప్పుడు రాష్ట్రంలో అందుకు భిన్నంగా జరుగుతోంది.

రెవెన్యూ లోటు 183 శాతానికి..

అంచనాలంటే ఐదో పదో అటూఇటూ అవుతాయి. కానీ, రాష్ట్ర బడ్జెట్ అంచనాలు మాత్రం పూర్తిగా తలకిందులవడం గమనార్హం. 2025-26 బడ్జెట్లో రెవెన్యూ లోటు రూ.33,185 కోట్లు అని అంచనా వేశారు. అది రూ.40,000 కోట్లకు పెరిగితే అంచనాలే కదా అనుకోవచ్చు. కానీ, 11 నెలలకే లోటు రూ.60,812 కోట్లకు పెరిగింది. అంచనాల ప్రకారం, లోటు ప్రతి నెలా రూ.2,765 కోట్లు ఉండాలి. కానీ, రూ.5,528 కోట్లకు చేరిపోయింది. అంచనాలకు మించి 183 శాతానికి చేరిందని 'కాగ్' తన నివేదికలో వెల్లడించింది.

ఆదాయంలో రివర్స్..

అప్పులు, లోటు విషయంలో పెరిగే అంచనాలు, ఆదాయం విషయంలో మాత్రం రివర్స్ అవుతాయి. 12 నెలల్లో రూ.2.17 లక్షల కోట్ల ఆదాయం అంచనా వేస్తే, 11 నెలల్లో అది రూ.1.49 లక్షల కోట్ల వద్దే నిలిచిపోయింది. అంచనాల ప్రకారం నెలకి రూ.18,164 కోట్లు రావాలి. కానీ, ఆదాయం రూ.13,595 కోట్ల వద్దే ఆగిపోయింది. మార్చిలో రూ.20,000 కోట్ల ఆదాయం వస్తుందనుకుంటే 2025-26 మొత్తం రెవెన్యూ ఆదాయం రూ.1,70,000 కోట్లకు చేరుతుంది. అంచనాలు మాత్రం రూ.2.17 లక్షల కోట్లు. గత ఆర్థిక సంవత్సరంలో కూడా ఇంచుమించు ఇదే ఆదాయం వచ్చింది. ఆదాయం అంచనాలకు తగ్గట్టు లేకపోయినా అప్పులు మాత్రం ప్రతి బడ్జెట్లోనూ అంచనాలను దాటుతున్నాయి. 2025-26 బడ్జెట్లో కూడా అప్పులు రూ.79,952 కోట్లుగా అంచనా వేశారు. కానీ, ఈ ఏడాది ఫిబ్రవరి నాటికే రూ.94,436 కోట్లు చేశారు. మార్చిలో 18వ తేదీనాటికి ఇంకో రూ.10,000 కోట్లు అప్పు చేశారు. దీంతో బడ్జెట్ అప్పులే రూ.లక్ష కోట్లు దాటిపోయాయి.

నియంత్రణ లేని ఖర్చులు ప్రభుత్వ రెవెన్యూ ఖర్చుల్లో జీతాలు, రిటైర్డ్ ఉద్యోగుల పెన్షన్లు, పింఛన్ల వాటా, వేల కోట్లు పంచిపెట్టే సంక్షేమ పథకాలే అత్యధికం. వీటిలో ఏది తగ్గించాలో తెలియని పరిస్థితి. పథకాలకు అనర్హులను ఏరివేయడం, అవసరం లేని పథకాలను ఆపేయడం ద్వారా రెవెన్యూ లోటును చాలా వరకు కట్టడి చేయవచ్చు. కానీ, ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా రాజకీయ ప్రయోజనాల దృష్ట్యా సంక్షేమ పథకాల జోలికి వెళ్లడం లేదు. కుదిరితే మరో నాలుగు పథకాలు పెంచడమేగానీ అనవసరమైన వాటిని ఆపడం లేదు. రూ.లక్షల కోట్లు అప్పులు తెచ్చి అనవసర పథకాల కోసం ఖర్చు పెట్టడం కంటే విద్య, వైద్యం, మౌలిక సదుపాయాల కల్పన, చిన్న, మధ్యతరహా, భారీ ప్రాజెక్టులకు కేటాయిస్తే సంక్షేమానికి మించిన ఫలితాలు ప్రజలకు అందుతాయని ఆర్థిక నిపుణులు సూచిస్తున్నారు.

# పేద ముస్లిం ఇంట..లోకేశ్ తెచ్చిన రంజాన్ సంబరం!

**ఇల్లు నిర్మిస్తానని గతేడాది మంత్రి హామీ**
**ఏడాది తిరక్కుండానే ఇంటి నిర్మాణం పూర్తి**
**కృతజ్ఞతలు తెలిపిన షాహెన్‌షా కుటుంబం**



**మార్చి 22 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** గుంటూరు జిల్లా మంగళగిరికి చెందిన ఓ పేద ముస్లిం కుటుంబానికి ఇచ్చిన మాటను మంత్రి లోకేశ్ నిలబెట్టుకున్నారు. గతేడాది పవిత్ర రంజాన్ మాసంలో చేసిన వాగ్దానాన్ని ఏడాది తిరగకముందే నెరవేర్చారు. వారికి కొత్త ఇంటిని నిర్మించి ఇచ్చి, ఆ పేద కుటుంబానికి నిజమైన పండగ తీసుకొచ్చారు. వివరాల్లోకి వెళ్తే.. రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని మంత్రి లోకేశ్.. గతేడాది మంగళగిరి బస్టాండు సమీపంలోని షేక్ షాహెన్‌షా అనే ఓ పేద ముస్లిం ఇంటికి అనుకోని అతిథిగా వెళ్లారు. కుటుంబసభ్యులతో కలిసి ఇఫ్తార్ విందును స్వీకరించి, ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఆ సందర్భంలో షాహెన్‌షా నివసిస్తున్న ఇంటిని మంత్రి పరిశీలించి కుటుంబసభ్యుల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. తమ పూర్వీకులు నిర్మించిన రేకుల ఇంటి స్థానంలో కొత్త ఇల్లు నిర్మించి, తమను ఆదుకోవాలని షాహెన్‌షా కుటుంబసభ్యులు లోకేశ్‌ను కోరారు. ఈ సందర్భంగా ఆ కుటుంబానికి ఇల్లు నిర్మించి ఇచ్చే బాధ్యత తాను తీసుకుంటానని ఆయన హామీ ఇచ్చారు. ఏడాది తిరగకముందే కొత్త ఇల్లు ఇంటిని నిర్మించి, అందించారు. పవిత్ర రంజాన్ మాసంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకొని, ఆ కుటుంబానికి అండగా నిలిచారు. దీంతో షాహెన్‌షా, ఆయన కుటుంబసభ్యులు మంత్రి లోకేశ్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.

# మహాద్వారాన్ని కాదని.. సాధారణ భక్తుడిలా..!

**శ్రీవారిని దర్శించుకున్న చంద్రబాబు**
**మనవడు దేవాంశ్ పుట్టినరోజు సందర్భంగా కుటుంబంతో తిరుమలకు**
**ఒక రోజు అన్న ప్రసాద వితరణ**



**మార్చి 22 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ముఖ్యమంత్రి చంద్రబాబు శనివారం తిరుమలలో కుటుంబ సమేతంగా పర్యటించారు. మనవడు దేవాంశ్ పుట్టినరోజును పురస్కరించుకుని కుటుంబ సమేతంగా శుక్రవారం సాయంత్రమే తిరుమలకు చేరుకున్న ఆయన.. శనివారం ఉదయం సతీమణి భువనేశ్వరి, కుమారుడు లోకేశ్, మనవడు దేవాంశ్, మరదలు ఇందిర, సోదరి కుమార్తె భర్త దిలీప్‌తో కలిసి సంప్రదాయ వస్త్రధారణ, నుదుట తిరునామంతో వైకుంఠం క్యూకాంప్లెక్స్ వద్దకు చేరుకున్నారు. వాస్తవానికి ముఖ్యమంత్రి హోదాలో ఉన్న నేపథ్యంలో ఆయన మహద్వారం నుంచి లోపలికి ప్రవేశించే అవకాశం ఉంది. అయినా.. ఎప్పటిలానే సామాన్య భక్తుడిలా క్యూలైన్ ద్వారా మహద్వారం వద్దకు చేరుకున్నారు. అక్కడ ఆలయ అర్చకబృందం, టీటీడీ బోర్డు చైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో రవిచంద్ర, అదనపు ఈవో వెంకయ్య చౌదరి ఇస్తికఫాల్ స్వాగతం పలికారు. ఆలయంలోకి వెళ్లిన సీఎం.. ధ్వజస్తంభానికి నమస్కరించారు. తర్వాత గర్భాలయంలోని మూలవిరాట్టును దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అర్చకులు, జీయర్‌స్వాములు ఆయనతో శ్రీవారి శేషవస్త్రాన్ని ధరింపజేశారు. అనంతరం వకుళమాతను దర్శించుకుని ఆలయ ప్రదక్షిణగా వచ్చి విమానవేంకటేశ్వరస్వామిని, భాష్యకార్ల సన్నిధి, యోగ నరసింహస్వామిని సీఎం దర్శించుకున్నారు. హుండీలో కానుకలు వేసి రంగనాయక మండపానికి చేరుకోగా వేదపండితులు ఆశీర్వచనం చేశారు. అనంతరం చైర్మన్ బీఆర్ నాయుడు శ్రీవారి తీర్థప్రసాదాలు, చిత్రపటం, పంచాంగం తదితరాలను అందజేశారు.

స్వయంగా వడ్డించి

మనవడు దేవాంశ్ పుట్టిన రోజునాడు తిరుమలలో అన్నప్రసాద వితరణకు అయ్యే ఖర్చును చంద్రబాబు కుటుంబం విరాళంగా ఇస్తున్న విషయం తెలిసిందే. ఇలా ఇప్పటివరకు 12 సార్లు విరాళాన్ని అందజేశారు. తాజాగా శనివారం 'ఒకరోజు అన్నప్రసాద వితరణ స్కీం'కు రూ.44 లక్షలు అందజేశారు. శ్రీవారి దర్శనం అనంతరం వెంగమాంబ అన్నప్రసాద భవనానికి చేరుకున్నారు. అక్కడ మనవడు దేవాంశ్, కుటుంబ సభ్యులతో కలిసి భక్తులకు అన్నప్రసాదాలు వడ్డించారు. పలువురు భక్తులతో మాట్లాడి టీటీడీ కల్పిస్తున్న సౌకర్యాలపై ఆరాతీశారు. అనంతరం చంద్రబాబు కూడా సతీమణి, మనవడు, కుమారుడు మంత్రి లోకేశ్‌తో కలిసి అన్నప్రసాదాలు స్వీకరించారు.

భక్తులతో మమేకం

సీఎం చంద్రబాబు ప్రొటోకాల్‌ను పక్కన పెట్టి మరీ శ్రీవారి భక్తులను ఆప్యాయంగా పలకరించారు. అన్నప్రసాద భవనం నుంచి అతిథిగృహం వద్దకు కాన్వాయ్‌లో వెళుతున్న సమయంలో లేపాక్షి సర్కిల్ వద్ద భక్తులు భారీగా ఉండటాన్ని గమనించిన సీఎం వాహనం దిగి వారి వద్దకు వెళ్లారు. కరచాలనం చేస్తూ ఫొటోలు దిగారు. స్థానిక మహిళ ఇచ్చిన కరుంగలి మాలను స్వీకరించి ధరించారు. కొందరు చిన్నారులను ఎత్తుకుని ఫొటోలు దిగిన సీఎం.. మరికొందరు భక్తులతో టీటీడీ సౌకర్యాలపై ఆరా తీశారు. లడ్డూ ప్రసాదాలు ఎలా ఉన్నాయని అడిగారు. దీనికి భక్తుల నుంచి విశేష స్పందన లభించింది. ప్రస్తుతం లడ్డూలు చాలా రుచిగా ఉన్నాయని భక్తులు ముక్తకంఠంతో తెలిపారు. మరికొంతమంది దర్శనం వేగంగా జరిగేలా చూడాలని కోరగా, సీఎం స్పందిస్తూ ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ వ్యవస్థను ఇప్పటికే ఏర్పాటు చేశామని, త్వరలోనే ఏఐ టెక్నాలజీ ద్వారా మరింత త్వరగా దర్శనం అయ్యేలా చూస్తామని చెప్పారు.

పొంగలిని పంచుకున్నారు!

వెంగమాంబ సత్రంలో భక్తులకు అన్నప్రసాదాలను వడ్డించిన అనంతరం సీఎం దంపతులు కూడా సాధారణ భక్తులతో కలిసి అన్నప్రసాదాలు స్వీకరించారు. ఈ క్రమంలో సిబ్బంది సీఎం చంద్రబాబుకు పొంగలి అధికంగా వడ్డించడాన్ని ఆయన సతీమణి భువనేశ్వరి గమనించారు. దీంతో 'కొంచెం నాకు పెట్టండి' అని ఆమె చెప్పడంతో చంద్రబాబు తన విస్తరిలోని పొంగలిని సతీమణి భువనేశ్వరితో పంచుకున్నారు.

# పేకాట స్థావరంపై దాడి

**-4 గురు వ్యక్తులు అరెస్టు,రూ.21,000/- నగదు,3 మోటార్ సైకిళ్లు,3 సెల్ ఫోన్ లు స్వాధీనం.**



**క్రైమ్ కౌంటర్ :** నాదెండ్ల -పల్నాడు జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు ఆదేశాల మేరకు ఆదివారం నాదెండ్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని చిరుమామిళ్ళ గ్రామం ఎన్ఎస్పి కెనాల్ దగ్గర పేకాట ఆడుతున్నారనే సమాచారంతో నాదెండ్ల పోలీసులు పేకాట స్థావరంపై దాడులు చేసి4గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి 21,000/- నగదు,3 మోటార్ సైకిళ్లు,3 సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకున్నారు. నాదెండ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని నాదెండ్ల పోలీస్ స్టేషన్ ఇన్చార్జ్ జె.నిరంజన్ హెచ్చరించారు. దాడులలో స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# కోస్తా.. సీమలో చెదురుమదురు వర్షాలు



**మార్చి 22 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** గల్ఫ్ ఆఫ్ మన్నార్ నుంచి తమిళనాడు మీదుగా ఉత్తర కర్ణాటక వరకు ఉపరితల ద్రోణి విస్తరించింది. దక్షిణ కర్ణాటక పరిసరాల్లో మరో ఉపరితల ఆవర్తనం ఆవరించింది. మరోవైపు పలుచోట్ల ఎండ తీవ్రత కొనసాగింది. దీంతో వాతావరణ అనిశ్చితి నెలకొని శనివారం కోస్తా, రాయలసీమల్లో పలుచోట్ల పిడుగులు, ఈదురుగాలులతో వర్షాలు కురిశాయి. కొన్నిచోట్ల పంటలకు నష్టం వాటిల్లింది. శనివారం ఉదయం రాత్రి వరకు మంగళగిరిలో 35.75, పల్నాడు జిల్లా నెమలకళులో 33, ఏలూరు జిల్లా రేచర్లలో 30 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. కాగా రాయలసీమలోని పలు జిల్లాల్లో ఎండ తీవ్రత కొనసాగింది. కర్నూలులో 38.4 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. రానున్న 24 గంటల్లో కోస్తా, రాయలసీమల్లో అక్కడక్కడా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది.

# గేట్ ఫలితాల్లో ఆర్జీయూకేటీ విద్యార్థుల సత్తా

**అమరావతి, మార్చి 22 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** గేట్ ఫలితాల్లో రాజీవ్‌గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ (ఆర్జీయూకేటీ) విద్యార్థులు సత్తా చాటారు. 110 మంది 1500లోపు ర్యాంకులు సాధించారు. వీరిలో ఎక్కువ మందికి ప్రభుత్వరంగ సంస్థల్లో ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉందని ఆర్జీయూకేటీ వర్గాలు తెలిపాయి. 300కు పైగా విద్యార్థులకు ఐఐటీల్లో పీజీ అడ్మిషన్లు వస్తాయన్నారు. ఆలిండియా స్థాయిలో ఆర్కే వ్యాలీ క్యాంపస విద్యార్థులు షేక్ మునీర్ 5, పసుపులేటి రవితేజ 8, కంద్ర సార్విక 22, చేతన్ వరుణ్ 53, కప్పల అభిషేక్ 84 ర్యాంకులు సాధించారు. శ్రీకాకుళం క్యాంపస్ విద్యార్థులు సాయి గణేష్ గౌండు 31, ఇంటూరు ఉమ్మ?షచంద్ర 77 ర్యాంకులు సాధించారు. నూజివీడు క్యాంపస్ విద్యార్థులు వీఎస్ఎం శేష సురేశ్ 37, మనోజ్‌కుమార్ 43, ఎ.తిలక్‌దేవి ప్రశాంత్ 54 ర్యాంకులు సాధించారు. ఒంగోలు క్యాంపస్ విద్యార్థులు టి.విజ్ఞాన్ 153, ఎస్.దుర్గాప్రసాద్ 166 ర్యాంకులు సాధించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఆర్జీయూకేటీ ఇన్‌చార్జ్ చాన్స్‌లర్ కె.మధుమూర్తి అభినందించారు.

క్రైం కౌంటర్ ప్రకాశం

సోమవారం 23 మార్చి 2026

# క్లిక్ తప్పితే ఖాతా ఖాళీ

సోషల్ గ్రూపుల్లో 'ఏపీకే' ఫైళ్ల లింకులు వద్దు

డిజిటల్ అరెస్టు అనేది దేశ చట్టంలోనే లేదు

టోల్ ఫ్రీ నంబర్ 1930కు ఫోన్ చేయాలి

డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తా నిర్దేశం




**అమరావతి, మార్చి 22 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** యాండ్రాయిడ్ ఫోన్‌లో జాగ్రత్త లేకుండా ఏదో ఒకటి క్లిక్ చేస్తే ఖాతా ఖాళీ అయ్యే ప్రమాదం ఉందని డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తా హెచ్చరించారు. ఏపీకే ఫైళ్ల విషయంలో అప్రమత్తంగా ఉండాలని కోరారు. సైబర్ మోసగాళ్లు ట్రెండ్‌ను అనుసరిస్తుంటారని, గ్యాస్ కొరతను వాడుకుని ఇప్పుడు ఆ తరహా ఆప్షన్లు పంపుతున్నారని తెలిపారు. వాటి నుంచి అప్రమత్తంగా ఉండాలంటూ శనివారం పోలీస్ బాస్ ఒక ప్రకటన విడుదల చేశారు. "గ్యాస్ కనెక్షన్ రీ కేవైసీ అంటారు.. ప్రభుత్వ పథకాల కోసం అంటారు... ఏదో ఒకటి చెప్పి ఏపీకే ఫైళ్లు డౌన్‌లోడ్ చేయిస్తారు. వ్యక్తిగత, బ్యాంకు ఖాతా వివరాలు అడిగి ఫోన్ యాకట?స్‌లోకి తీసుకుంటారు. బ్యాంకు లావాదేవీలు జరిపి మొత్తం డబ్బు ఖాతాలో నుంచి లాగేస్తారు.. జాగ్రత్త" అంటూ అప్రమత్తం చేశారు. సోషల్ మీడియా ద్వారా వచ్చే 'ఏపీకే ఫైల్స్' ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్ధారించుకోకుండా డౌన్‌లోడ్ చేయవద్దని సూచించారు. ఒకసారి ఫోన్ ఆపరేషన్ సైబర్ నేరగాడి చేతిలోకి వెళ్లిందంటే సొమ్ము కాజేసే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేసేలోపే విదేశాల్లోని క్రిప్టో ఖాతాల్లోకి డబ్బు చేరిపోతుందని వివరించారు. వాట్సాప్, టెలిగ్రామ్ తదితర సోషల్ మీడియా మార్గాల్లో వచ్చే 'ఏపీకే ఫైల్స్' డౌన్‌లోడ్ చేయక పోవడమే ఉత్తమం అని చెప్పారు. అవి ఇన్‌స్టాల్ అవగానే ఎస్ఎంఎస్‌లు, కాల్స్, కాంటాక్టులు, బ్యాంక్ ఖాతాలు, పాస్‌వర్డ్‌లు అన్నీ అవతలి వ్యక్తులు సులభంగా లాగేస్తారన్నారు. "అవి మీకు అవసరం అనిపిస్తే నేరుగా ప్లే స్టోర్‌లో వెతికి సరిచూసుకున్నాకే నిర్ణయం తీసుకోండి. ఫోన్ సెట్టింగ్స్‌లో 'ఇన్‌స్టాల్ ఫ్రమ్ అన్నోన్ సోర్సెస్' అనే ఆప్షన్‌ను డిజేబుల్ చేసుకోవాలి.

పొరపాటున ఎవరైనా మాల్వేర్ ఇన్‌స్టాల్ చేసుకుంటే వెంటనే ఫోన్ రీబూట్ చేసుకోవాలి. రూ.50వేల ఫోన్ రూ.8వేలకు, 4కిలోల డ్రై ఫ్రూట్స్ రూ.400 అంటూ వచ్చే ప్రకటనల పట్ల జాగ్రత్తగా ఉండాలి. ఇలాంటి ఆఫర్ల పేరుతో సైబర్ నేరగాళ్ల బారిన పడొద్దు. ఒకవేళ ఎవరైనా మోసపోతే టోల్ ఫ్రీ నంబర్ 1930కు ఫోన్ చేయాలి. డిజిటల్ అరెస్టు పేరుతో ఎవరైనా వీడియో కాల్స్ చేస్తే ఎట్టి పరిస్థితులోనూ భయపడొద్దు. అటువంటిది మన దేశ చట్టంలోనే లేదు. బెదిరిస్తే బ్యాంకు ఖాతాల నుంచి సొమ్ము బదిలీ చేయవద్దు. స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయండి" అని డీజీపీ సూచించారు.

# ఎమ్మెల్యే చిర్రి బాలరాజుకు షాక్..

## భారీగా నగదు మాయం



**మార్చి 22 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** సైబర్ నేరగాళ్లు ఎంతటి వారినైనా వదలడం లేదు. సామాన్యుల నుంచి ప్రజాప్రతినిధుల వరకు అందరూ వీరి వలలో చిక్కుకుంటున్నారు. తాజాగా ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గ ఎమ్మెల్యే చిర్రి బాలరాజు సైబర్ మాయగాళ్ల వలలో చిక్కకుని భారీగా నష్టపోయారు. కేవలం ఒకే ఒక్క క్లిక్‌తో ఆయన బ్యాంక్ ఖాతా ఖాళీ అయిపోయింది. ఆర్టీఏ (=ూా) చలానా పేరుతో ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మొబైల్‌కు ఓ మెసేజ్ వచ్చింది. అందులో ఆయన వాహనానికి సంబంధించి ట్రాఫిక్ చలానా పెండింగ్‌లో ఉందని, దాన్ని చెల్లించాలని కోరుతూ లింక్ పంపారు. అది నిజమైన చలానా అని నమ్మిన ఎమ్మెల్యే, ఆ మెసేజ్‌లో ఉన్న లింక్‌ను క్లిక్ చేశారు. అది ఓ మాల్వేర్ ఉన్న యాప్ డౌన్‌లోడ్‌కు దారితీసింది. లింక్ ఓపెన్ చేసిన కాసేపటికే జంగారెడ్డిగూడెంలోని ఇండస్ ఇండ్ బ్యాంక్ బ్రాంచ్‌లో ఉన్న ఆయన ఖాతా నుంచి ఏకంగా రూ. 12 లక్షలు మాయమయ్యాయి.

పోలీసుల చర్యలు.. తన ఫోన్ హ్యాక్, నగదు విత్‌డ్రా అయినట్లు మెసేజ్ రావడంతో షాక్‌కు గురైన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు వెంటనే అప్రమత్తమయ్యారు. ఈ విషయంపై జీలుగుమిల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సైబర్ నేరగాళ్లను పట్టుకునేందుకు పోలీసులు చర్యలు చేపట్టారు. సైబర్ క్రిమినల్స్ ఐపీ అడ్రస్ ట్రాకింగ్, యాప్ డేటా విశ్లేషణ వంటి సాంకేతిక పద్ధతులను ఉపయోగించి నిందితులను అదుపులోకి తీసుకోవడం కోసం అన్ని విధాలుగా పోలీసులు ప్రయత్నిస్తున్నారు.

# విహారయాత్రలు విద్యార్థులకు సృజనాత్మకతను పెంపొందిస్తాయి..

## యారవ రమా శ్రీనివాస్ (కనిగిరి ఏఎంసీ చైర్మన్)

**170మంది విద్యార్థులుకు రవాణా, భద్రత, ఆహారం సదుపాయాల కల్పన**

**ఒత్తిడికి దూరంగా -- ప్రకృతి మధ్య సంతోష క్షణాలు, కొత్త అనుభవాల సొంతం**

**ఆనందదాయకంగా విద్యార్థుల కోలాటం**





**కనిగిరి, మార్చి 22, క్రైం కౌంటర్** విహారయాత్రలు విద్యార్థులకు సృజనాత్మకత పెంపొందించి, విద్యార్థులలో ఒత్తిడిని తగ్గించి వారిలో నూతన ఉత్సాహాన్ని నింపుతాయని కనిగిరి నియోజకవర్గ ఏఎంసి చైర్మన్ యారవ రమా శ్రీనివాస్ అన్నారు. ఆదివారం పామూరు మండల పరిధిలోనీ వెస్ట్ కట్టకిందపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని వేస్ట్ కటికిందపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాల, కందులవారిపల్లి ఎంపీపీ ఎస్ పాఠశాల, డివి పాలెం ఎంపీపీ ఎస్ పాఠశాల మూడు ప్రభుత్వ పాఠశాలలకు చెందిన సుమారు 150 నుండి 170 మంది విద్యార్థి, విద్యార్థినులకు పెంచలకోన, సోమశిల కు విహారయాత్రను తన సొంత నిధులతో కనిగిరి ఏఎంసీ చైర్మన్ యారమ శ్రీనివాస్ ఘనంగా నిర్వహించారు. ముఖ్యంగా మూడు ప్రత్యేక బస్సులను, ఉదయం టిఫిన్, మధ్యాహ్న భోజనం, సాయంత్రం స్నాక్స్, విద్యార్థులు సంస్కృతి కార్యక్రమాలకు కోలాట ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు రోజువారీ పాఠశాల ఒత్తిడికి దూరంగా విశ్రాంతి పొందేందుకు, ప్రకృతి అందాలను ఆస్వాదిస్తూ కొత్త ప్రదేశాలను అన్వేషించేందుకు ఈ యాత్ర ఉపయోగపడింది. అలాగే సాంస్కృతిక అవగాహన పెంపొందించుకోవడం, స్నేహితులతో కలిసి ఆనందంగా గడపడం ద్వారా వారి వ్యక్తిత్వ వికాసానికి ఇది దోహదపడింది అని అన్నారు.యాత్రలో భాగంగా విద్యార్థులకు భద్రత, ఆహారం, రవాణా వంటి అన్ని సౌకర్యాలను సమగ్రంగా కల్పించారు. ఈ సందర్భంగా ఉ



పాధ్యాయులు, తల్లిదండ్రులు యారవ రమా శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలిపారు.విద్యతో పాటు ఇలాంటి విహారయాత్రలు విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని విద్యావేత్తలు అభిప్రాయపడ్డారు.

# అత్యాధునిక పరికరాలతో స్టేట్ ఫుడ్ ల్యాబ్స్‌గా మార్పు

**నెల రోజుల్లో విశాఖలో, 4 నెలల్లో గుంటూరులోనూ**

**ఎన్ఏబీఎల్ అక్రిడిటేషన్ వచ్చాక తిరుమలలో పూర్తిస్థాయిలో పరీక్షలు: మంత్రి సత్యకుమార్**



**మార్చి 22 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** 'ప్రజలకు నాణ్యమైన ఆహార పదార్థాలను అందించేందుకు రాష్ట్రంలోని 11 ల్యాబ్‌లను స్టేట్ ఫుడ్ ల్యాబ్‌లుగా ఆధునికీకరించేందుకు చర్యలు చేపట్టాం' అని మంత్రి సత్యకుమార్ పేర్కొన్నారు. శనివారం తిరుమలలో ఆయన మీడియాతో మాట్లాడారు. 'నెల రోజుల్లో విశాఖలో, 4 నెలల్లో గుంటూరులోనూ ల్యాబ్‌లు అందుబాటులోకి వస్తాయి. కర్నూలులో సైతం ఒక స్టేట్ ఫుడ్ ల్యాబ్‌ను నోటిఫై చేశాం. రెండేళ్లలో ల్యాబ్‌లన్నింటినీ పూర్తిస్థాయిలో ఆపరేషన్‌లోకి తీసుకువస్తాం. అత్యధికంగా ఫెర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ వాడటం వల్ల ప్రజలు అనారోగ్యానికి... ముఖ్యంగా క్యాన్సర్ వంటి రోగాలకు గురవుతున్నారు. నాణ్యమైన పదార్థాల వాడకంపై అవగాహన కల్పిస్తాం. ఇంటిగ్రేటెడ్ పెస్ట్ మేనేజ్‌మెంట్(ఐపీఎం) ఫుడ్ సెఫ్టీ నేతృత్వంలో దాడులు చేస్తాం. లీగల్ మెట్రాలజీతో కలసి శాంపిల్స్ తీసుకువచ్చి తప్పు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. 2014లో రాష్ట్రం విడిపోయినా ఐపీఎం శాఖ విభజన మాత్రం 2022లో జరిగింది. ఇందులో 723 మంది సిబ్బందికిగాను 144 మంది మాత్రమే ఉన్నారు. ప్రధాన కార్యాలయంలో 279 మందికిగాను ఏడుగురు మాత్రమే ఉన్నారు. సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకొని వెళ్లగా 150 పోస్టులను మంజూరు చేశారు. తిరుమలలో శనివారం ప్రారంభమైన ల్యాబ్‌కు ఎన్ఏబీఎల్ అక్రిడిటేషన్ రావాలి. అందుకు ఏడాది సమయం పడుతుంది. అది వస్తే పూర్తిస్థాయి పరీక్షలకు వీలుంటుంది. అప్పటి వరకూ ఇక్కడ అనాలసి?సలు మాత్రమే జరుగుతాయి. ఎక్కడా అక్రమాలకు తావులేకుండా బ్లాక్‌చెయిన్ సాంకేతికతను అందుబాటులోకి తీసుకురావాలని సీఎం సూచించారు. నాణ్యత విషయంలో రాజీ పడవద్దని స్పష్టం చేశారు' అని మంత్రి తెలిపారు.

# పారిశ్రామికాభివృద్ధిలో మరో ముందడుగు.. స్టీల్ ప్లాంట్‌కు రేపు భూమి పూజ..

**అమరావతి, మార్చి 22 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధికి సంబంధించి మరో ముందడుగు పడింది. అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం రాజయ్యపేటలో ఆర్సెలార్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ఇండియా ప్లాంట్‌కు రేపు(సోమవారం) భూమి పూజ జరగనుంది. కేంద్ర మంత్రులతో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్లాంట్‌కు శంకుస్థాపన చేయనున్నారు. రేపు మధ్యాహ్నం నేరుగా నక్కపల్లి మండలం రాజయ్యపేటకు ముఖ్యమంత్రి చంద్రబాబు చేరుకుంటారు. మధ్యాహ్నం 3.40 గంటలకు ఎక్స్‌పీరియన్స్ జోన్ సందర్శించటంతో పాటు ఏఎంఎన్ఎస్ ఇండియా స్టీల్ ప్లాంట్ మోడల్‌ను పరిశీలిస్తారు.అనంతరం కేంద్ర మంత్రులతో కలిసి శంకుస్థాపన ఫలకం ఆవిష్కరించనున్నారు. సాయంత్రం 4.50 గంటలకు శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగించనున్నారు. ఈ భూమి పూజకు ఆర్సెలార్ మిట్టల్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ లక్ష్మీ నారాయణ మిట్టల్, ఏఎంఎన్ఎస్ ఇండియా చైర్మన్ ఆదిత్య మిట్టల్, నిప్పాన్ స్టీల్ ఇండియా ప్రతినిధులు వస్తున్నారు. కేంద్ర ఉక్కు శాఖ మంత్రి హెచ్.డి. కుమారస్వామి, పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ఇతర ముఖ్య నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు.

లక్ష కోట్ల రూపాయల పెట్టుబడి..

సుమారు 1,35,964 కోట్ల రూపాయల భారీ పెట్టుబడితో ఈ ప్రాజెక్టు




రూపుదిద్దుకుంటోంది. ఇది రాష్ట్ర చరిత్రలోనే అతిపెద్ద పారిశ్రామిక పెట్టుబడులలో ఒకటి విశేషం. ఈ పరిశ్రమ ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు లక్ష మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. ఆర్సెలార్ మిట్టల్ – నిప్పాన్ స్టీల్ సంస్థలు ఏడాదికి 17.8 మిలియన్ మెట్రిక్ టన్నుల ఉక్కు ఉత్పత్తిని లక్ష్యంగా పెట్టుకున్నాయి. ఈ సంస్థలు అత్యంత ఆధునికమైన, పర్యావరణహితమైన సాంకేతికతను ఇక్కడ ఉపయోగించనున్నాయి.

## కూటమి ప్రభుత్వం సుపరిపాలన అందిస్తోంది: ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు



**మార్చి 22 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** తిరుపతి: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో చిత్తూరు పార్లమెంట్ పరిధిలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నామని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు తెలిపారు. జిల్లాలో మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు పేర్కొన్నారు. పాకాల--కాట్పాడి రైల్వే లైన్ పనులను ప్రారంభిస్తున్నామని, ఇది రవాణా సౌకర్యాలను మరింత మెరుగుపరుస్తుందని చెప్పారు. అలాగే కేంద్రీయ విద్యాలయాలను జిల్లాలోకి తీసుకురావడంలో కీలక ముందడుగు వేసినట్లు వెల్లడించారు. దేశవ్యాప్తంగా మంజూరైన 14 కేంద్రీయ విద్యాలయాల్లో రెండు చిత్తూరు జిల్లాలో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.గ్రామీణాభివృద్ధి విషయంలో కూడా పలు చర్యలు చేపట్టినట్లు ఎంపీ పేర్కొన్నారు. 149 గ్రామాల్లో గ్రామ సడక్ యోజన కింద రోడ్ల నిర్మాణం పూర్తి చేసినట్లు చెప్పారు. వ్యవసాయానికి అవసరమైన నీటి సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి పెట్టి, హంద్రీ-నీవా ప్రాజెక్ట్ పనులను వేగంగా కొనసాగిస్తున్నామని తెలిపారు. విద్యా రంగంలో గురుకుల విద్యాలయాల్లో కనీస వసతులను మెరుగుపరిచామని చెప్పారు. అలాగే పారిశ్రామిక అభివృద్ధి దిశగా ఎంఎస్ఎంఈల ద్వారా సుమారు 2 వేల కొత్త పరిశ్రమలు ప్రారంభమయ్యాయని వెల్లడించారు. దీని వల్ల నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయని తెలిపారు. అదేవిధంగా పీఎం సూర్యఘర్ పథకం కింద సబ్సిడీతో సౌరఫలకాలను అందిస్తున్నామని, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారని ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు పేర్కొన్నారు. మొత్తంగా కూటమి ప్రభుత్వం ప్రజలకు సుపరిపాలన అందిస్తూ, చిత్తూరు జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తోందని ఆయన స్పష్టం చేశారు.

## మా ప్రభుత్వంపై వైసీపీ అసత్య ప్రచారాలు చేస్తోంది.. మంత్రి ఆనం ధ్వజం



**మార్చి 22 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** : వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఏపీ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రాన్ని వైసీపీ రూ.10 లక్షల కోట్ల అప్పుల్లో ముంచి వెళ్లిపోయిందని ధ్వజమెత్తారు. అభివృద్ధిలో కూటమి ప్రభుత్వం ఎక్కడా రాజీపడకుండా ముందుకెళ్తోందని చెప్పుకొచ్చారు. ఈరోజు(ఆదివారం) నెల్లూరు జిల్లాల్లో పర్యటించి, పలు కార్యక్రమాల్లో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. జగన్ హయాంలోని ఐదేళ్లలో రాజకీయాలు ఇంత ప్రశాంతంగా ఉన్న పరిస్థితి లేదని తెలిపారు. త్వరలో శ్రీరామ పట్టాభిషేకం కార్యక్రమాలు.. తమ ప్రభుత్వానికి రెండేళ్ల సమయం కూడా పూర్తి కాకుండానే వైసీపీ నేతలు తమపై మాటల దాడులు చేస్తున్నారని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆగ్రహించారు. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌లో మంచి పరిశ్రమ వస్తే, కావాలనే వైసీపీ నేతలు ఆరోపణలు చేస్తున్నారని దుయ్యబట్టారు. మంత్రి నారా లోకేశ్‌పై కావాలనే జగన్ అండ్ కో ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని చెప్పుకొచ్చారు. ఏపీవ్యాప్తంగా త్వరలో శ్రీరామ పట్టాభిషేకం కార్యక్రమాలు జరుగుతాయని వెల్లడించారు.తన అన్న వివేకా గుర్తుకొస్తున్నారు.. దాని కంటే ముందే, నెల్లూరు రూరల్‌లో అభివృద్ధి పనుల జాతర జరుగుతోందని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు. అభివృద్ధికి కావాల్సిన నిధుల కోసం నిరుత్సాహపడకుండా.. అవి వచ్చే వరకు ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ప్రయత్నాలు చేస్తారని తెలిపారు. తన అన్న వివేకానందరెడ్డి రాజకీయాల్లో తనను ప్రోత్సహించారని గుర్తుచేసుకున్నారు. అలాగే కోటంరెడ్డి సోదరులను చూస్తుంటే తనకు తన అన్న వివేకా గుర్తుకువస్తున్నారని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు.

## ఘోర ప్రమాదం.. స్పాట్‌లోనే ముగ్గురి మృతి

**మార్చి 22 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** తూ.గో.జిల్లా: దేవరపల్లి మండలం ఎర్నగూడెంలో ఘోర రోడ్డుప్రమాదం సంభవించింది. రెండు కార్లు ఎదురెదురుగా ఢీకొని ముగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే మృతిచెందారు. ఎర్నగూడెం వద్ద ఓ కారు రాంగ్ రూట్‌లో ఫ్లైఓవర్ పైకి వెళ్లింది. దీంతో ఎదురుగా వస్తున్న మరో కారు ఈ వాహనాన్ని బలంగా ఢీకొట్టింది. రెండు కార్లు వేగంగా ఢీకొట్టుకోవడంతో నుజ్జునుజ్జు అయ్యాయి. ఈ ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు స్పాట్‌లోనే మృతిచెందగా.. మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు.స్థానికుల సమాచారం మేరకు పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. స్థానికుల సహాయంతో బాధితులను వెంటనే ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రమాదంపై కేసు నమోదు చేసి మృతుల వివరాలు సేకరిస్తున్నారు పోలీసులు. ప్రమాదం గురించిన మరింత సమాచారం ఇంకా తెలియాల్సి ఉంది.

# గ్లోబల్ డెస్టినేషన్‌గా ఉత్తరాంధ్ర

**జూన్ నెలాఖరుకు భోగాపురం ఎయిర్‌పోర్టు ప్రారంభం**

**దేశంలో ప్రతి 45 రోజులకు ఒక కొత్త విమానాశ్రయం**

**ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు ఇవ్వాలన్నదే లక్ష్యం**

**సీఐఐ సదస్సులో కేంద్ర మంత్రి రామ్మోహన్ వెల్లడి**




**మార్చి 22 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఉత్తరాంధ్ర ఇప్పుడు గ్లోబల్ డెస్టినేషన్‌గా మారిందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు అన్నారు. 'స్వర్ణాంధ్ర-2047' పేరుతో విశాఖపట్నంలో సీఐఐ శనివారం నిర్వహించిన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. భోగాపురం విమానాశ్రయం, మూలపేట (శ్రీకాకుళం జిల్లా) పోర్టు త్వరలోనే ప్రారంభం కానున్నాయని చెప్పారు. అనకాపల్లి జిల్లా నక్కపల్లిలో ఆర్సెలార్ మిట్టల్ స్టీల్‌ప్లాంట్, విశాఖలో గూగుల్ ఏఐ డేటా సెంటర్, అనేక చైన్ హోటళ్లు శంకుస్థాపనలు చేసుకోనున్నాయని వివరించారు. వీటన్నింటిలో సీఐఐ కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. ఇకపై గ్రామీణ ప్రాంతాల్లో కూడా పారిశ్రామిక అవగాహన సదస్సులు నిర్వహించాలని సూచించారు. దేశంలో ప్రతి 45 నుంచి 50 రోజులకు ఒక కొత్త విమానాశ్రయం ప్రారంభించాలనే ప్రణాళికతో పనిచేస్తున్నట్లు వెల్లడించారు. దేశంలో భవిష్యత్తు అవసరాలకు 1,700 విమానాలు అవసరమని, రానున్న 16 ఏళ్లలో అవన్నీ సమకూరతాయన్నారు. పశ్చియాసియాలో యుద్ధం కారణంగా విమాన ఇంధన ధరలు పెరుగుతున్నాయని, అయితే ఆ భారం ప్రయాణికులపై పడకుండా చర్చలు జరుపుతున్నామని చెప్పారు. గతంలో సంగీతం, క్రీడా పరికరాలను విమానాల్లో అనుమతించలేదని, ఇప్పుడు వాటితోపాటు పెంపుడు జంతువులకు సైతం అవకాశం కల్పించామని వివరించారు. రాష్ట్రంలో కొత్త విమానాశ్రయాల నిర్మాణంతో పాటు 14 ఎయిర్‌పోర్టులను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరికీ 2గంటల ప్రయాణ దూరంలో విమానాశ్రయం ఉండాలని చెప్పారు. రాష్ట్రానికి రూ.22లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చి, ఐదేళ్లలో 20లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని రామ్మోహన్ అన్నారు. అభివృద్ధి, సంక్షేమం ద్వారా ప్రజల్లో నమ్మకం పెంచుకుంటున్నామని చెప్పారు. దావోస్‌లో ఏపీని ఒక రాష్ట్రంలా కాకుండా ఒక దేశంలా భావిస్తూ ప్రాధాన్యమిస్తున్నారని, ఇదంతా సీఎం చంద్రబాబు కృషి వల్లనే సాధ్యమైందని పేర్కొన్నారు. భోగాపురం విమానాశ్రయాన్ని జూన్ నెలాఖరుకు ప్రారంభించాలనే యోచనలో ఉన్నామని, ఈ కార్యక్రమానికి ప్రధాని మోదీ హాజరవుతారని మంత్రి తెలిపారు. విమానాశ్రయం బయట పనులన్నీ పూర్తయ్యాయని, టెర్మినల్ లోపల పనులు జరుగుతున్నాయని చెప్పారు. సీఐఐ ఏపీ చైర్మన్ మురళీకృష్ణ గన్నమనేని అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో దక్షిణ ప్రాంత చైర్మన్, మూత్తూట్ ఫిన్‌కార్ప్ సీఎండీ థామస్ జాన్ కీలకోన్యాసం చేశారు. గ్రీన్‌కో ప్రెసిడెంట్ మహేశ్ కొల్లి మాట్లాడారు. అనంతరం ఇండస్ట్రియల్ సేఫ్టీ ఎక్సలెన్స్-2025 పురస్కారాలను 64 కంపెనీలకు అందించారు.

## దేవుడికి, కన్నతల్లికి జగన్ గౌరవం ఇవ్వరు.. ఎంపీ కలిశెట్టి ధ్వజం



**అమరావతి, మార్చి 22 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై తెలుగుదేశం విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ హయాంలోని ఐదేళ్లల్లో ఉత్తరాంధ్రను నిర్లక్ష్యం చేశారని ధ్వజమెత్తారు. ఉత్తరాంధ్రను ఉత్తుత్తి ఆంధ్రగా మార్చి అభివృద్ధిని అడ్డుకున్నారని ఆగ్రహించారు. ఈరోజు(ఆదివారం) అమరావతిలోని టీడీపీ కార్యాలయంలో ఎంపీ కలిశెట్టి మీడియాతో మాట్లాడారు. ఉత్తరాంధ్ర ద్రోహిగా జగన్ నిలిచిపోయారని విమర్శించారు. ఐదేళ్ల పాలనలో ఉత్తరాంధ్ర వనరులను వైసీపీ దొంగలు దోచుకున్నారని ఫైర్ అయ్యారు. జగన్ రెడ్డి కన్నతల్లిని కూడా మోసం చేశారని ఆరోపించారు. కన్నతల్లిపైనే సొంత పత్రికలో తప్పుగా మాట్లాడించి వార్తలు రాయిస్తున్నారని దుయ్యబట్టారు. విజయమ్మపై అవమానకరంగా వైసీపీ సైకోలతో జగన్ మాట్లాడిస్తున్నారని మండిపడ్డారు. సమాజం, తల్లి, చెల్లి పట్ల కనికరం లేని జగన్ నాయకుడిగా ఎలా రాణిస్తారు..? అని ప్రశ్నల వర్షం కురిపించారు.

అభివృద్ధిని అడ్డుకునేలా కేసులు..

రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకునేలా కేసులు వేయిస్తూ.. రాక్షసుడిలా జగన్ అడ్డుకుంటున్నారని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు ధ్వజమెత్తారు. జగన్ బాబాయ్, మాజీ మంత్రి వివేకానందరెడ్డిని హత్య చేసి గుండెపోటని, ఆ తర్వాత నారాసుర రక్త చరిత్ర అంటూ విష ప్రచారం చేశారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ఆడబిడ్డగా ఎవరికైనా అన్యాయం జరిగితే అండగా నిలిచే బాధ్యత తమ ప్రభుత్వానిదని చెప్పుకొచ్చారు. అది విజయమ్మ అయినా మరే ఇతర మహిళ అయినా న్యాయం కావాలంటే అండగా నిలబడతామని స్పష్టం చేశారు. పాదయాత్రలో జగన్ ఇచ్చిన ప్రతి మాట మోసమని ఐదేళ్ల పాలనలో చూశామని అన్నారు. ఐదేళ్ల పాలనలో జగన్ చెప్పిందంతా అబద్ధం, చేసిదంతా మోసమని ఎద్దేవా చేశారు. తల్లిని, చెల్లిని ఎరగా చూపి ఎన్నికల్లో లబ్ధి పొంది నేడు రోడ్డున పడేశారని ధ్వజమెత్తారు. జగన్ తల్లి విజయలక్ష్మిని, చెల్లెళ్లు షర్మిళ, సునీతాలకు వెన్నుపోటు పొడిచారని ఆగ్రహించారు.

హిందూ సంప్రదాయాలను జగన్ చులకనగా చూశారు..

హిందూ ధర్మాన్ని హిందూ సంప్రదాయాలను జగన్ చులకనగా చూశారని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు మండిపడ్డారు. తిరుపతి వేంకటేశ్వరస్వామి లడ్డూను అపవిత్రం చేసి మహాపాపం చేశారని ఫైర్ అయ్యారు. దేవుడు, కన్నతల్లి, వ్యవస్థ, చట్టం అంటే జగన్‌కు గౌరవం లేదని దుయ్యబట్టారు. ఆయన లాంటి వ్యక్తి సమాజానికి ప్రమాదమని హెచ్చరించారు. జగన్‌ను సంఘ బహిష్కరణ చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

ఉపాధి కల్పించేలా ఆర్సెలార్ మిట్టల్


దేశంలోనే అతిపెద్ద గ్రీన్ ఫీల్డ్ స్టీల్ ప్లాంట్ ఆర్సెలార్ మిట్టల్ ఉత్తరాంధ్రకు వచ్చిందని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు తెలిపారు. ఉత్తరాంధ్ర యువతకు ఉపాధి కల్పించేలా ఆర్సెలార్ మిట్టల్ ప్రాజెక్టుకు సీఎం చంద్రబాబు శంకుస్థాపన చేయబోతున్నారని ప్రస్తావించారు. రూ.1.05 లక్షల కోట్లతో నిర్మించే ఈ ప్రాజెక్టు 2029లోగా పూర్తి అవుతుందని తెలిపారు. ఈ ప్రాజెక్టు ఉత్తరాంధ్రకు మరో మణిహారంగా నిలవబోతోందని చెప్పుకొచ్చారు. జూన్‌లో భోగాపురం ఎయిర్‌పోర్టు నుంచి సర్వీసులు ప్రారంభమవుతాయని స్పష్టం చేశారు. ఉత్తరాంధ్ర అభివృద్ధిని 20 నెలల్లో సీఎం చంద్రబాబు చేసి చూపించారని వ్యాఖ్యానించారు. 20 నెలల్లోనే ఏపీలో మంచి పాలన చూశామని ప్రజలు సంతోషిస్తున్నారన్నారు. చెప్పినవే కాకుండా చెప్పనివి కూడా అమలు చేస్తున్నామని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు పేర్కొన్నారు.

# పట్టణ వ్యర్థాలతో గ్యాస్ ఉత్పత్తి

**59.85 కోట్లతో 5 సీబీజీ ప్లాంట్ల ఏర్పాటు**

**రాజమహేంద్రవరం, నెల్లూరు, గుంటూరు, ఒంగోలు ప్రాంతాల్లో కొత్తగా స్థాపన**

**విజయవాడలో అప్‌గ్రేడ్.. ప్రభుత్వం ఆమోదం**



**మార్చి 22 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** పట్టణ వ్యర్థాల నిర్వహణలో స్థిరత్వం సాధించడంతో పాటు శుభ్ర ఇంధన ఉత్పత్తిని ప్రోత్సహించే దిశగా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని పట్టణ స్థానిక సంస్థల్లో 5 కంప్రెస్సుడ్ బయో గ్యాస్ (సీబీజీ) ప్లాంట్ల ఏర్పాటు కోసం రూ.59.85 కోట్లకు పరిపాలనా ఆమోదం మంజూరు చేసింది. రోజుకు మొత్తంగా 125 టన్నుల సామర్థ్యంతో మున్సిపల్ ఘన వ్యర్థాల ఆధారిత బయో ఎనర్జీ ప్రాజెక్టులను అమలు చేయనుంది. ఈ మేరకు పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ఉత్తర్వులు జారీచేసింది. రాజమహేంద్రవరం, నెల్లూరు, గుంటూరు, ఒంగోలు ప్రాంతాల్లో కొత్తగా ఈ ప్లాంట్లను ఏర్పాటు చేయనుండగా.. విజయవాడలో ఇప్పటికే ఉన్న ప్లాంట్‌ను పునరుద్ధరించి, అప్‌గ్రేడ్ చేయనున్నారు. ప్రతి సీబీజీ ప్లాంట్ సామర్థ్యం రోజుకు 25 టన్నులు ఉంటుంది. కేంద్ర ప్రభుత్వం సవరించిన అంచనాల ప్రకారం 100 టీపీడీ (టన్స్ పర్ డే) ప్లాంట్ ఖర్చు రూ.32 కోట్లు, 25 టీపీడీ ప్లాంట్ ఖర్చు రూ.12.60 కోట్లు, విజయవాడ ప్లాంట్ అప్‌గ్రేడ్ వ్యయం రూ.9.45 కోట్లుగా ఉంది. ఈ ప్రాజెక్టులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, పట్టణ స్థానిక సంస్థలతో పాటు ప్రైవేట్ డెవలపర్లు కలిసి నిధులు సమకూర్చనున్నారు. ప్రైవేట్ డెవలపర్లు 36 శాతం పెట్టుబడి పెట్టి, 20 ఏళ్ల పాటు ప్లాంట్ నిర్వహిస్తే సీబీజీ అమ్మకం ద్వారా ఆదాయం పొందనున్నారు. ఈ ప్రాజెక్టులకు స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ నోడల్ ఏజెన్సీగా వ్యవహరించనుంది. సీఎ?సఐఆర్-ఐఐసీటీ హైదరాబాద్ సాంకేతిక మార్గదర్శకత్వం అందిస్తుంది. పట్టణ స్థానిక సంస్థలు ప్లాంట్ల కోసం భూమి, రోడ్లు, నీరు, విద్యుత్ సదుపాయాలు కల్పించాలి. ఈ ప్రాజెక్టులు స్వచ్ఛ భారత్ మిషన్ లక్ష్యాల సాధనలో కీలకంగా నిలవడంతో పాటు పట్టణ వ్యర్థాల్ని వనరులుగా మలచడంలో ఆదర్శంగా నిలుస్తాయని ప్రభుత్వం భావిస్తోంది.

క్రైమ్ కౌంటర్ విజయవాడ

# వెలుగు మండల సమాఖ్యల మాయాజాలం

**లెక్క తేలని మండలాల నిధులు**
**పేద ఎస్సీ, ఎస్టీ మహిళల సొమ్ము రూ.130 కోట్లు పక్కదారి**
**'సెర్ప్' సిబ్బంది, స్థానిక నేతలు స్వాహా!**
**విచారణ జరిగితేనే దొంగలెక్కలు వెలుగులోకి**

**మార్చి 22 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** వెలుగు పథకంలో ఎస్టీ, ఎస్టీ మహిళలకు చెందాల్సిన నిధులు ఏమయ్యాయో అంతుపట్టడం లేదు. దళిత, గిరిజన, వాటర్‌షెడ్ ప్రాంతాల్లోని పేద మహిళలను అభివృద్ధిలోకి తీసుకొచ్చేందుకు కేటాయించిన ఈ సొమ్ము మాయమైంది. సీఐఎఫ్, పీవోపీ నిధులను రాజకీయ నాయకుల సమావేశాలకు ధారాదత్తం చేసినట్లుగా.. 'ఉన్నతి' నిధులు కూడా చోటా మోటా నేతలకు కట్టబెట్టేశారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఆటీవల కొన్ని జిల్లాల్లో డ్వాక్రా సంఘాల మధ్య జరిగిన గొడవల్లో ఉన్నతి నిధుల గల్లంతు విషయం బయటపడింది. పలు జిల్లాల్లో ఈ నిధులు రూ.130 కోట్ల వరకు దారితప్పినట్లు తెలుస్తోంది.

వడ్డీ లేకుండా రుణాలు..

గ్రామీణ పేదరిక నిర్మూలన సొసైటీ (సెర్ప్) ఆవిర్భవించి పదేళ్లయిన సందర్భంగా 2009లో అప్పటి ఉమ్మడిరాష్ట్ర ప్రభుత్వం.. ఇంకా అభివృద్ధి చెందని దళిత, గిరిజన మహిళా సంఘాలకు చెందిన మహిళల స్వయం సమృద్ధి కోసం 'ఉన్నతి' పథకాన్ని తీసుకొచ్చింది. 2011 వరకు ఈ నిధులతో పేద ఎస్సీ, ఎస్టీ మహిళలకు రుణాలు అందించి వారికి స్వయం ఉపాధి పథకాలు అమలు చేయాలని నిర్ణయించారు. ఈ పథకం అమలుకు ఒక్కో జిల్లాలో ఎస్సీ, ఎస్టీ జనాభా అధికంగా ఉండే 6 నుంచి 10 మండలాలను ఎంపిక చేశారు. వీటిని అప్పట్లో 'ఉన్నతి' మండలాలుగా గుర్తించారు. వీటి కోసం ప్రత్యేకంగా కమ్యూనిటీ కోఆర్డినేటర్లను, ఏపీడీలను కూడా నియమించారు. 'ఉన్నతి' పథకం కింద ప్రతి జిల్లాకు రూ.10 కోట్లు కేటాయించారు. ఆయా మండలాల్లో ఒక్కోదానికి రూ.60 లక్షల నుంచి రూ.కోటిన్నర దాకా విడుదల చేశారు. ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి 13 జిల్లాల్లో సుమారు రూ.130 కోట్ల వరకు విడుదలయ్యాయి. ఈ నిధులను గ్రామ సమాఖ్యలోను, మండల సమాఖ్యలోను ఉంచి సదరు డ్వాక్రా సంఘాలకు ఆర్థిక పరపతి అందించాలి. ఆ మండలాల్లో ఎస్సీ, ఎస్టీ డ్వాక్రా సంఘాలకు, వాటర్‌షెడ్ ప్రాంతాల్లో పేద మహిళా సంఘాలకు రుణాలు అందించి స్వయం ఉపాధి యూనిట్లు అభివృద్ధి చేశారు. ఎస్సీ, ఎస్టీలకు వడ్డీ లేకుండా ఈ రుణాలందించారు. ఈ రుణాలను తాము చెల్లించామని సదరు డ్వాక్రా సంఘాలు చెబుతున్నాయి. కానీ ఆ నిధులు గ్రామ సమాఖ్యల్లోనూ లేవు.. ప్రభుత్వం వద్దా లేవు. ఏమయ్యాయో పట్టించుకునే అధికారీ లేరు. వీటిని వెలుగు సిబ్బందితో పాటు స్థానిక నేతలు కాజేసినట్లు తెలుస్తోంది. సెర్ప్‌కు వివిధ సందర్భాల్లో ఆయా పథకాల కింద కేటాయించిన నిధులు ఆయా గ్రామ, మండల సమాఖ్యల్లోనే ఉన్నాయని లెక్కలు రాసుకుంటున్నా.. నిజానికి అక్కడ లేవంటున్నారు. ఆయా జిల్లాలకు ప్రాజెక్టు డైరెక్టర్లుగా వచ్చిన అధికారులు కూడా ఆ నిధుల ఊసెత్తడం లేదు.

మహిళా సంఘాలను శక్తిమంతం చేసేందుకు నిధులు...

రాష్ట్రంలో పేదరిక నిర్మూలన జరగాలంటే అది మహిళల వల్లనే సాధ్యమని ఆనాడే ఎన్టీఆర్, ముఖ్యమంత్రి చంద్రబాబు ఊహించారు. 'వెలుగు' కార్యక్రమాన్ని పేదరిక నిర్మూలన కార్యక్రమంగా మార్చేశారు. డ్వాక్రా సంఘాలను శక్తిమంతమైన వ్యవస్థలుగా చేయడానికి అప్పట్లోనే భారీగా నిధులు కేటాయించారు. చంద్రబాబు హయాంలో డ్వాక్రా సంఘాలకు పెట్టుబడుల కోసం కమ్యూనిటీ ఇన్వెస్ట్ ఫండ్(సీఐఎఫ్) ఇవ్వగా.. ఆ తర్వాతి ప్రభుత్వాలు కూడా 'అత్యంత నిరుపేదలు (పీవోపీ)', 'మోడల్ మండలాలు' పేర్లతో నిధులు విడుదల చేశాయి. ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమం(యూఎన్‌డీపీ) నిధులు సైతం భారీగా వెలుగు కార్యక్రమాలకు చేదోడుగా నిలిచాయి. దీంతో పాటు మానవాభివృద్ధి కింద గర్భిణులకు చేదోడుగా నిలిచేందుకూ నిధులు విడుదల చేశారు. అయితే డ్వాక్రా సంఘాల వద్ద ఉండాల్సిన ఈ నిధులను చాపకింద నీరులా కొంత మంది 'సెర్ప్' సిబ్బంది కొద్ది కొద్దిగా కరగదీశారు. మండల సమాఖ్యలు సైతం నిధులు దుర్వినియోగం ఆరోపణలు ఎదుర్కొంటున్నాయి. ఎవరికి అందినకాడికి వారు ఈ నిధులను అప్పనంగా డ్రా చేసుకున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఈ నిధులపై విచారణ జరిపితే అవినీతిపరులను వెలుగులోకి తీసుకురావొచ్చన్న అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది. ప్రభుత్వం చొరవ తీసుకుని ఉన్నతి నిధుల గల్లంతుపై సమగ్ర విచారణ జరపాలని డ్వాక్రా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

# సంస్కరణల బాటలో ఉన్నత విద్య

**జాతీయ లెక్కలతో సరిపోల్చి.. మార్పులకు శ్రీకారం**
**వచ్చే ఏడాది నుంచి విద్యార్థులు, ఫ్యాకల్టీకి ఎఫ్ఆర్ఎస్**
**మూడు నెలల్లో 1500 పోస్టులు భర్తీ చేయాలని నిర్ణయం**



**మార్చి 22 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** రాష్ట్రంలో ఉన్నత విద్యలో అనేక సంస్కరణలకు శ్రీకారం చుట్టిన కూటమి ప్రభుత్వం.. దీనిపై సమగ్ర అధ్యయనం చేస్తోంది. రాష్ట్రంలోని కాలేజీలు, విద్యార్థుల సంఖ్యను దేశవ్యాప్త పరిస్థితితో బేరీజు వేసుకుని, అవసరమైన మార్పులు తీసుకువస్తోంది. జాతీయస్థాయి పరిస్థితితో పోలిస్తే.. మన రాష్ట్రంలో ఉన్నతవిద్యను అందించే కళాశాలల సంఖ్య ఎక్కువగానే ఉంది. దేశంలో సగటున ప్రతి లక్ష జనాభాకు 30 కాలేజీలు అందుబాటులో ఉంటే, మన రాష్ట్రంలో 49 కాలేజీలు ఉన్నాయి. రాష్ట్రంలో ప్రభుత్వ, ప్రైవేటు, యూనివర్సిటీ కాలేజీలు మొత్తంగా 2,655 ఉన్నాయి. వాటిలో 19.29 లక్షల మంది చదువుతున్నారు. 2025-26 విద్యా సంవత్సరంలో 6,86,434 సీట్లు అందుబాటులో ఉంటే 4,35,052 (63.38శాతం) భర్తీ అయ్యాయి. గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ రేషియో దేశంలో 28.4శాతం ఉంటే, రాష్ట్రంలో 36.5శాతం ఉంది. విద్యార్థులు, ఫ్యాకల్టీ(టీచర్) నిష్పత్తిని పరిశీలిస్తే.. రాష్ట్రంలో ప్రతి 16 మంది విద్యార్థులకు ఒక టీచర్ ఉన్నారు. అదే దేశంలో 23 మంది విద్యార్థులకు ఒక టీచర్ ఉన్నారు. కలెక్టర్ల సదస్సు సందర్భంగా రూపొందించిన నివేదికలో విద్యాశాఖ ఈ విషయాలను వెల్లడించింది. మొత్తం విద్యార్థుల్లో 17.27లక్షల మంది విద్యార్థులు రెగ్యులర్‌గా తరగతులకు హాజరవుతుంటే, 2.01లక్షల మంది డిస్టెన్స్ విధానంలో చదువుతున్నారు. సగటున ప్రతి కాలేజీలో 554 మంది విద్యార్థులు చేరుతున్నారు. కాగా జాతీయ సగటు 693గా ఉంది.

సంస్కరణలకు శ్రీకారం ఉన్నత విద్యను గాడిలో పెట్టేందుకు చర్యలు చేపట్టిన కూటమి ప్రభుత్వం అనేక సంస్కరణలకు శ్రీకారం చుట్టింది. సాంకేతిక విద్యాశాఖను రద్దుచేసి, ఉన్నత విద్యలో కమిషనరేట్ ఏర్పాటు చేసింది. యూనివర్సిటీల్లో న్యాయ వివాదాలను పరిష్కరించి 3నెలల్లో 1500 పోస్టులు భర్తీ చేయాలని నిర్ణయించింది. బీటెక్‌లో క్వాంటమ్ టెక్నాలజీ కోర్సులు వచ్చాయి. కాలేజీలను పరిశ్రమలతో అనుసంధానం చేస్తున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్నత విద్య హాజరులో అనేక అక్రమాలు జరుగుతున్నాయి. బీఈడీ కోర్సులు చదివేవారిలో చాలామంది కాలేజీల ముఖం చూడట్లేదు. దీనికి చెక్ పెట్టాలని నిర్ణయించిన ఉన్నత విద్యాశాఖ వచ్చే విద్యా సంవత్సరం నుంచి అన్ని కోర్సుల్లో విద్యార్థులు, ఫ్యాకల్టీకి ముఖ ఆధారిత హాజరును తప్పనిసరి చేసింది.

# వర్షాలు ఆలస్యమైనా.. ఖరీఫ్ సాగుకు ఢోకాలేదు!

**మార్చిలోనూ అందుబాటులో 1,777 టీఎంసీలు..**
**రిజర్వాయర్లలో 608 టీఎంసీలు**
**మైనర్ ఇరిగేషన్‌లో 130 టీఎంసీలు**
**భూగర్భజలాలు 641 టీఎంసీలు**
**సుస్థిర యాజమాన్య విధానంతో నీటి భరోసా**
**అందుకే ఖరీఫ్‌కు మే 1 నుంచే నీరిస్తామని**
**ఇప్పటికే ముఖ్యమంత్రి ప్రకటన**
**సాగుకు రైతాంగమూ సన్నద్ధం**

**మార్చి 22 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** దేశవ్యాప్తంగా ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఉంటాయని భారత వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. ఈ ఏడాది రాష్ట్రంలో ఎండలు బాగా ఉంటాయని.. ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకుని సమగ్ర నీటి యాజమాన్య విధానాలను పాటించాలని రాష్ట్రప్రభుత్వాన్ని అప్రమత్తం చేసింది. ఆ శాఖ అంచనాల మాదిరిగానే మార్చి రెండోవారంలోనే ఎండలు మండిపోతున్నాయి. ఇక ముందు మరింత ముదురుతాయి. అయితే వర్షాలు ఆలస్యమైనా ఖరీఫ్ సాగుకు ముప్పులేదని, రిజర్వాయర్లు, చిన్ననీటివనరుల్లో చాలినంత నీరు ఉందని ప్రభుత్వ వర్గాలు స్పష్టం చేస్తున్నాయి. రాష్ట్రంలో నీటి సంవత్సరం మే ఒకటో తేదీన మొదలవుతుంది. ప్రధాన రిజర్వాయర్ల నుంచి ఖరీఫ్‌కు నీటి విడుదల మే నెలలోనే ప్రారంభమవుతుంది. ఖరీఫ్ ప్రణాళికను వ్యవసాయ శాఖ ఇప్పటికే సిద్ధం చేసింది. ఉగాది నాడు వ్యవసాయ పంచాంగాన్ని విడుదల చేస్తుంది. గత ఏడాది విస్తారంగా వర్షాలు కురవకపోయినా.. ఎగువ నుంచి వచ్చిన వరదతో కృష్ణా నదిపై నిర్మించిన ప్రాజెక్టులన్నీ నిండాయి. ఎగువ నుంచి వచ్చిన వరద నీటిని హంద్రీ-నీవా సుజల స్రవంతి. గాలేరు-నగరి సుజల స్రవంతి ప్రధాన కాలువల ద్వారా రాయలసీమలోని గొలుసుకట్టు చెరువులకు మళ్లించారు. చెరువులన్నింటిని నింపడంతో నీటి నిల్వలతోపాటు భూగర్భ జలాల నిల్వలూ పెరిగాయి. జల వనరుల శాఖ సమగ్ర నీటి యాజమాన్య విధానాన్ని అమలు చేయడంతో.. ఈ ఏడాది ఖరీఫ్‌కు ఢోకా లేదన్న విశ్వాసం కనిపిస్తోంది. అందుకే మే 1 నుంచే ఖరీఫ్‌కు నీటిని విడుదల చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. దీంతో రైతాంగం సాగుకు సన్నద్ధమవుతోంది.


నీటినిల్వలు ఇలా..

రాష్ట్రంలో గత ఏడాది కంటే ఈ ఏడాది 1.35 శాతం అధికంగా.. 900.70 మిల్లీ మీటర్ల మేర వర్షాలు కురిశాయి. ఈ వర్షాలతో 608.4 టీఎంసీల నీటి నిల్వలు రిజర్వాయర్లలో అందుబాటులో ఉన్నాయని జల వనరుల శాఖ అధికారికంగా నిర్వహిస్తున్న 'ఏపీ రిమ్స్ ' యాప్ వెల్లడిస్తోంది. 'గురువారంనాటికి వివిధ జలాశయాల్లో 608.4 టీఎంసీలున్నాయి. మైనర్ ఇరిగేషన్ చెరువుల్లో 129.81 టీఎంసీల నీరుంది. 640.76 టీఎంసీల భూగర్భ జలాలు సహా చిన్ననీటి వనరుల్లో 1,168.7 టీఎంసీలు ఉన్నాయి. మొత్తంగా 1,777 టీఎంసీలు అందుబాటులో ఉన్నాయి' అని జలవనరుల శాఖ వెల్లడించింది.

గోదావరి, కృష్ణా జిల్లాల్లో మైనస్

రాష్ట్రంలో భూగర్భ జలాల్లో కాకినాడ జిల్లాలో 14.72 శాతం మేర మైనస్ కనిపిస్తోంది. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో 23..33 శాతం లోటు ఉంది. తూర్పుగోదావరిలో మైనస్ 26.21 శాతం, పశ్చిమగోదావరిలో మైనస్ 17.05 శాతం, కృష్ణా జిల్లాలో మైనస్ పది శాతం నమోదయ్యాయి. మిగిలిన జిల్లాలన్నిటిలోనూ భూగర్భ జలాలు సమృద్ధిగానే ఉన్నాయి. రాష్ట్రంలోని జలాశయాలన్నింటిలోనూ 55.19 శాతం నీటి నిల్వలు ఉన్నాయి. 62 శాతం మేర చెరువుల్లో నీళ్లున్నాయి. భూగర్భ జలాలు సాగునీటి ప్రాజెక్టుల కంటే ఎక్కువగా 640.76 టీఎంసీల టీఎంసీల వరకు ఉన్నాయి.

# ఇంటర్మీడియట్ జవాబు పత్రాల మూల్యాంకనం షురూ



**మార్చి 22 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఇంటర్మీడియట్ పరీక్షలు కొనసాగుతున్నాయి. మార్చి 25వ తేదీతో ఇవి ముగియనున్నాయి. ఈ ఇంటర్మీడియట్ పరీక్షల జవాబు పత్రాల మూల్యాంకనం మార్చి 23వ తేదీ సోమవారం నుంచి ప్రారంభించనున్నారు. అందుకోసం ప్రభుత్వం ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈ పరీక్షల ఫలితాలను ఏప్రిల్ రెండో వారంలో వెలువరించేందుకు కసరత్తు చేస్తున్నట్లు ఇంటర్మీడియట్ విద్యా మండలి కార్యదర్శి రంజిత్ బాషా వెల్లడించారు. ఇప్పటికే ఇంటర్మీడియట్ ప్రధాన పరీక్షలన్నీ మార్చి 18వ తేదీతోనే ముగిశాయని ఆయన గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో మార్చి 23 నుంచి జవాబు పత్రాల మూల్యాంకనం చేపట్టనున్నట్లు వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా 25 జిల్లా కేంద్రాల్లో ఈ మూల్యాంకనం కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఒక్కో లెక్చరర్‌కు ఉదయం 15, మధ్యాహ్నం 15 జవాబు పత్రాలను మూల్యాంకనానికి ఇస్తారు. ఈ మూల్యాంకనం చేసే జూనియర్ లెక్చరర్లకు విద్యా శాఖ ఇప్పటికే మార్గదర్శకాలను జారీ చేసింది. ఈ మూల్యాంకనం చేసేటప్పుడు చేతిరాత బాగాలేదనే కారణంతో విద్యార్థుల మార్కులు తగ్గించొద్దని జారీ చేసిన మార్గదర్శకాల్లో స్పష్టం చేసింది. విద్యార్థుల రాసిన సమాధానాల ఆధారంగానే మూల్యాంకనం చేయాలని సూచించింది. జవాబు పత్రంలోని సమాధానాలు పూర్తిగా చదవకుండా మార్కులు ఇవ్వవద్దంది.

మూల్యాంకనం పూర్తయిన తిరిగి పరిశీలించి.. మార్కులు స్పష్టంగా వేయాలని సూచించింది. ఈ మూల్యాంకనంలో పొరపాట్లు చేసే భారీగా జరిమానాలు ఉంటాయని హెచ్చరించింది. పేపరు మూల్యాంకనం చేసిన వారు పొరపాట్లు చేస్తే.. రూ. 3 వేలు నుంచి రూ.7,500 వరకూ, పరిశీలించిన వారికి రూ. 2 వేలు నుంచి రూ. 3,750 వరకు జరిమానాలు విధిస్తామని తెలిపింది. మార్కుల్లో భారీ వ్యత్యాసం వస్తే మూల్యాంకనం నుంచి డీబార్ చేస్తామని ఇంటర్మీడియట్ బోర్డు ఉన్నతాధికారులు హెచ్చరించారు.

రాష్ట్రంలో ఈ ఏడాది ఇంటర్మీడియట్ బోర్డు పరీక్షలు ఫిబ్రవరి 23 నుంచి ప్రారంభమయ్యాయి. ఇంటర్ ఫస్ట్, సెకండీయర్ పరీక్షలకు మొత్తం 10,57,312 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారు.

# తిరుమల పవిత్రతకు భంగం కలగొద్దు

**భక్తులకు చిన్న ఇబ్బంది కూడా రావొద్దు**
**ప్రసాదాలు, తాగునీటిలో నాణ్యత కోసం**
**టెక్నాలజీని సమర్థంగా వినియోగించాలి**
**కల్తీ నివారణే లక్ష్యంగా పని చేయాలి**
**అధికారులకు సీఎం చంద్రబాబు నిర్దేశం**
**తిరుమలలో స్టేట్ ఫుడ్ ల్యాబ్ ప్రారంభం**

**మార్చి 22 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** తిరుమలలో భక్తులకు నాణ్యమైన ప్రసాదాన్ని, తాగునీటిని అందించేందుకు టెక్నాలజీని సమర్థవంతంగా వినియోగించుకోవాలని అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. కల్తీ నివారణ లక్ష్యంగా పనిచేయాలని నిర్దేశించారు. దాదాపు రూ.25 కోట్లతో తిరుమలలో ఏర్పాటు చేసిన స్టేట్ ఫుడ్ ల్యాబ్‌ను చంద్రబాబు శనివారం ప్రారంభించారు. 1981లో నీటి పరీక్షల కోసం చిన్నదిగా ప్రారంభమైన ఈ విభాగాన్ని అత్యాధునిక సదుపాయాలతో తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్‌తో కలిసి ల్యాబ్‌లో ఏర్పాటు చేసిన 50కిపైగా పరికరాలను స్వయంగా పరిశీలించారు. న్యూఢిల్లీ నుంచి వచ్చిన 'ఎఫ్ఎ?సఎ?సఏఐ' ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పాండా, 'సీఎ?ఫటీఆర్ఐ' డైరెక్టర్ గిరిధర్, సీనియర్ సైంటిస్ట్ ఉషారాణి, మైక్రో బయాలజిస్ట్ దామిని సింఘానీ ల్యాబ్‌లోని పరికరాల పనితీరును సీఎంకు వివరించారు. కొవ్వు ఆమ్లాలు, పురుగుమందులను పరీక్షించే జీసీ-ఎంఎస్; మైక్రో టాక్సిన్లు, ఔషధాలు, యాడిటివ్‌ల పరీక్షకు వినియోగించే హెచ్‌పీఎల్‌సీ-ఎల్‌సీ ఎంఎస్; ఆహారం, నీటిలో లోహాల గుర్తింపు కోసం వాడే ఏఎఎ?స-ఐసీపీ-ఎంఎస్ మిషన్; ఫైబర్, ప్రొటీన్, ఫ్యాట్ అనలైజర్లు, బ్యూటిరో రిఫ్రాక్టోమీటర్, యూవీ-విజిబుల్ స్పెక్ట్రోఫొటోమీటర్ వంటి యంత్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా సీఎం అధికారులతో మాట్లాడుతూ, భక్తుల నమ్మకానికి చిన్నపాటి విఘాతం కూడా కలిగించకూడదని స్పష్టం చేశారు. ప్రసాదాల తయారీలో వాడే ముడి పదార్థాల నాణ్యతను ఏ స్థాయిలో విశ్లేషించవచ్చని సీఎం అడిగి తెలుసుకున్నారు. బ్యాక్టీరియా గుర్తింపు కోసం ప్రత్యేకంగా క్లీన్ రూమ్, ఎయిర్ హ్యాండ్లింగ్ సిస్టమ్ వంటి భద్రతా ప్రమాణాలను చూసిన సీఎం.. అధికారులను అభినందించారు. ల్యాబ్ పరీక్షలకే పరిమితం కాకుండా అన్నప్రసాద కేంద్రాల్లోని వంటశాలల శుభ్రతపై కూడా దృష్టి సారించాలని సీఎం ఆదేశించారు. ఈ ల్యాబ్‌లో ప్రస్తుతం నెలకు వెయ్యి నుంచి 1,500 శాంపిళ్లను విశ్లేషిస్తున్నామని అధికారులు తెలిపారు.

# క్రైం కౌంటర్ సినిమా





## సూర్యకాంతం చనిపోతే ఎవరూ ఎందుకు వెళ్ళలేదంటే..?

తెలుగు సినీ చరిత్రలో సూర్యకాంతం గారి పేరుకు ఉన్న ప్రాముఖ్యత అపారం. సూర్యకాంతం అనే పేరుకు "సూర్యుడి కాంతి" అని గొప్ప అర్థం ఉన్నప్పటికీ, ఆమె సినిమాలలో పోషించిన "గడసరి అత్త" పాత్రల వల్ల ఈ పేరు జనంలో ఒక విలక్షణమైన ముద్ర వేసింది. నటుడు మురళీ మోహన్ తెలిపిన వివరాల ప్రకారం, ఆమె పాత్రల ప్రభావం ఎంతగా ఉందంటే, ఎవరైనా గట్టిగా మాట్లాడితే "ఏంటి ఆ సూర్యకాంతంలా అరుపులు?" అనేవారు. కాలక్రమేణా, ప్రజలు తమ పిల్లలకు సూర్యకాంతం అనే పేరు పెట్టుకోవడం కూడా మానేశారు. ఇది భారతదేశంలో ఏ ఇతర నటుడికీ దక్కని అరుదైన గౌరవం, ఒక పాత్ర జనం గుండెల్లో అంతగా నిలిచిపోయిందనడానికి నిదర్శనం.సూర్యకాంతం కేవలం ప్రతికూల పాత్రలకే పరిమితం కాలేదు. ఆమె అనేక సెంటిమెంటల్, హాస్యభరిత పాత్రలను కూడా అద్భుతంగా పోషించారు. తన పాత్రల ద్వారా ప్రేక్షకులను అలరించడమే కాకుండా, తన నటనకు తానూ భావోద్వేగానికి లోనయ్యేవారు. కొన్ని సన్నివేశాలలో కోడళ్లను తిట్టిన తర్వాత, సినిమా పూర్తవగానే వారి దగ్గరికి వెళ్లి "సారీ అమ్మా, సారీ రా నాన్న, ఇది నా పాత్ర మాత్రమే" అని ఏడ్చేసేవారని మురళీ మోహన్ వెల్లడించారు. ప్రేక్షకులు ఆమె నటనను కేవలం నటనగా కాకుండా, ఆమె పాత్రలో జీవిస్తుందని భావించారు. ఆమె నటనా ప్రతిభకు "మాయాబజార్" చిత్రం ఒక గొప్ప ఉదాహరణ. ఘటోత్కచుడి తల్లి పాత్రలో ఆమె హాస్యం, సమయస్ఫూర్తి అద్భుతంగా పండాయి. ఎస్.వి. రంగారావు గారితో కలిసి ఆమె చేసిన హాస్య సన్నివేశాలు ప్రేక్షకులను ఎంతగానో అలరించాయి.

ఎల్.వి. ప్రసాద్ గారు చెప్పిన ఒక సంక్రాంతి సందర్భంలోని సంఘటనను మురళీ మోహన్ గుర్తుచేసుకున్నారు. ఆ సన్నివేశంలో సూర్యకాంతం తన అద్భుతమైన డైలాగ్ డెలివరీ, సహజ నటనతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు. ఆమె నటనలో ఎక్కడా కృత్రిమత్వం కనిపించదని, అది ఆమె స్వతహాగా ఆ పాత్రలో ఒదిగిపోవడం వల్లేనని మురళీ మోహన్ స్పష్టం చేశారు. సూర్యకాంతం అద్వితీయమైన స్థానాన్ని "గుండమ్మ కథ" చిత్రం స్పష్టంగా తెలియజేస్తుంది. ఎన్.టి. రామారావు, అక్కినేని నాగేశ్వరరావు, ఎస్.వి. రంగారావు, సావిత్రి వంటి హేమాహేమీలున్న ఆ చిత్రానికి చక్రపాణి గారు "గుండమ్మ కథ" అని పేరు పెట్టాలని ప్రతిపాదించారు. ఇంతమంది అగ్రనటులు ఉన్నప్పటికీ, సూర్యకాంతం గారి పాత్ర పేరుతో సినిమాను విడుదల చేయడం అప్పట్లో ఒక విప్లవాత్మక నిర్ణయం. ఆ చిత్రానికి ఆమెనే హీరో అని, ఆమె పేరు పెట్టారంటే ఆవిడే హీరో అయినట్టేనని మురళీ మోహన్ వివరించారు. ఈ చిత్రాన్ని రీమేక్ చేయాలని ప్రయత్నాలు జరిగినప్పుడు, జూనియర్ ఎన్.టి.ఆర్, నాగ చైతన్య వంటి నటులను ఎంపిక చేసినా, గుండమ్మ పాత్రకు సూర్యకాంతం గారి స్థానంలో ఎవరు నటిస్తారనే ప్రశ్న తలెత్తింది. ఆమెను ఎవరూ భర్తీ చేయలేరని, ఆమె లేకుండా "గుండమ్మ కథ" రీమేక్ సాధ్యం కాదని అందరూ అంగీకరించారు. సూర్యకాంతం గారి నటనా ప్రభావం, ఆమె స్థానం తెలుగు సినిమా చరిత్రలో ఎప్పటికీ మరువలేనివి.

ఇక సూర్యకాంతం, ఘంటసాల వంటి లెజెండ్స్ చనిపోయిన సమయంలో.. అగ్రనటీనటులు ఎవరూ వారి ఆఖరి చూపుకు వెళ్లకపోవడం పట్ల మోహన్ బాబు స్పందించారు. షూటింగ్ ఉంది, ఔట్ డోర్‌లో ఉన్నాను.. రాలేకపోతున్నాను అనేవాళు తప్ప.. షూటింగ్స్ ఆపేసి అందరూ కలిసి వెళ్దాం అని ఆర్గనైజ్ చేసే వాళ్లు ఎవరూ లేరని మురళీ మోహన్ అభిప్రాయపడ్డారు.





## కమ్మని పనస తొనలు మధుమేహంతో బాధపడేవారు తినొచ్చా..?

వేసవిలో వచ్చే సీజనల్ పండ్లలో పనస ఒకటి. వేసవి రాకతో మామిడి, పనస, నేరేడు వంటి అనేక సీజనల్ పండ్లకు డిమాండ్ పెరుగుతుంది. పనస పండు మనందరి ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే పండు. ముఖ్యంగా ఈ కాలంలో మార్కెట్లో ఘుమఘుమలాడే పనస తొనలు నోరూరిస్తాయి. పనస పండు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. ఇందులో పోషకాలు సమృద్ధిగా ఉండటం వల్ల దీనిని ' సూపర్‌ఫుడ్' అని కూడా పిలుస్తారు. ముఖ్యంగా పనస పండు ఫైబర్‌కు అద్భుతమైన, సహజమైన మూలం. వేసవిలో పనస పండు తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏమిటో ఇక్కడ తెలుసుకుందాం..

పనసను ఎందుకు పోషకాహారంగా పరిగణిస్తారు?


ఆయుర్వేదంలో పనసకాయను బరువైన,నూనె అధికంగా ఉండే కూరగాయగా పరిగణిస్తారు. ఇది శరీరానికి అవసరమైన పోషకాలను అందిస్తుంది. అలాగే పచ్చి పనసకాయతో రకరకాల వంటకాలు కూడా వండుకుని తింటుంటారు. ఇలా తినడం వల్ల శరీరంలోని వాతాన్ని సమతుల్యం చేయడానికి కూడా సహాయపడుతుంది. అదేవిధంగా బలహీనమైన జీర్ణవ్యవస్థ ఉన్నవారు పనసకాయను జాగ్రత్తగా తినాలి. ఎందుకంటే ఇది జీర్ణం కావడానికి చాలా సమయం పడుతుంది. దాని అధిక పోషక విలువలు కారణంగా ఇది జీర్ణం కావడానికి ఎక్కువ సమయం పడుతుంది.

పనస పండు తినడం వల్ల ఏ వ్యాధి నయమవుతుంది?

పనస పండు తినడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి. ఇది మధుమేహ వ్యాధిగ్రస్తులకు ఎంతో మేలు చేస్తుంది. మధుమేహం ఉన్నవారు పనస పండును తినడం ద్వారా శరీరంలోని గ్లైసెమిక్ ఇండెక్స్‌ను తగ్గించుకోవచ్చు. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. పనస పండును తినడం గుండెకు కూడా మేలు చేస్తుంది. కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడుతుంది. దీనిలో అధికంగా ఉండే పొటాషియం గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

పనస పండు కడుపుకు మంచిదా?

పనసపండులో పీచుపదార్థం కూడా అధికంగా ఉంటుంది. మలబద్ధకం లేదా పేగు సంబంధిత సమస్యలతో బాధపడుతున్నవారు పనసపండును తినడం వల్ల పేగులు శుభ్రపడటానికి సహాయపడుతుంది. ఇది శరీరం నుంచి మలినాలను కూడా త్వరగా తొలగిస్తుంది. కడుపుకు మేలు చేయడమే కాకుండా చర్మానికి కూడా చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. పనసపండులో ఉండే 'ఎ', 'సి' విటమిన్లు కలిసి చర్మ, జుట్టు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. అయితే పనసపండు అందరికీ మేలు చేయదు. గ్యాస్ లేదా జీర్ణ సమస్యలు ఉన్నవారు దీనిని మితంగా తీసుకోవాలి. అలాగే శరీరంలో వాత దోషం ఎక్కువగా ఉంటే, పనసపండు వంటకాలను తక్కువ మసాలాలతో తయారుచేసుకుని పరిమిత పరిమాణంలోనే తీసుకోవాలి.



## పచ్చి బొప్పాయి సుగుణాలు..

పచ్చి బొప్పాయి ఆరోగ్యానికి చాలా మేలు చేసే పండు. ఇది పూర్తిగా పండకపోయినా ఇందులో అనేక పోషకాలు దండిగా ఉంటాయి. పచ్చి బొప్పాయికి ఆయుర్వేదంలో ప్రత్యేక ప్రాముఖ్యత ఉంటుంది. ఎందుకంటే ఇది అనేక శారీరక సమస్యలకు సహజ నివారణగా పనిచేస్తుంది. అన్నింటికంటే ముందు పచ్చి బొప్పాయి జీర్ణక్రియకు చాలా మేలు చేస్తుంది. ఇందులో 'పాపైన్' అనే ఎంజైమ్ ఉంటుంది. ఇది ఆహారాన్ని జీర్ణం చేయడంలో సహాయపడుతుంది. బొప్పాయి ఎసిడిటీ, గ్యాస్, మలబద్ధకం వంటి సమస్యలను తగ్గిస్తుంది. ఆహారం జీర్ణం కానప్పుడు, కడుపు భారంగా అనిపించినప్పుడు పచ్చి బొప్పాయి ఉపయోగపడుతుంది. బరువు తగ్గడానికి పచ్చి బొప్పాయి సహాయపడుతుంది. ఇందులో కేలరీలు తక్కువగా, పీచుపదార్థం ఎక్కువగా ఉండటం వల్ల కడుపు నిండినట్లుగా అనిపించి ఇంకా తినాలనే కోరికను తగ్గిస్తుంది. అందువల్ల బరువును నియంత్రించడంలో ఇది ఉపయోగపడుతుంది. అలాగే పచ్చి బొప్పాయి రోగనిరోధక శక్తిని పెంచుతుంది. ఇందులో విటమిన్లు సి, ఎ, ఇతర యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి శరీరాన్ని ఇన్ఫెక్షన్ల నుంచి రక్షిస్తాయి. దీనిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల శరీరం బలంగా ఉంటుంది.

పచ్చి బొప్పాయి చర్మానికి కూడా మేలు చేస్తుంది. దీనిలోని పోషకాలు చర్మాన్ని పోషించి, మృదువుగా ఉంచడంలో సహాయపడతాయి. కొందరు పచ్చి బొప్పాయిని ఫేస్ ప్యాక్‌గా కూడా ఉపయోగిస్తారు. ఇది కాకుండా పచ్చి బొప్పాయి పీరియడ్స్ సమస్యలలో కూడా ఉపయోగపడుతుంది. ఇది శరీరంలోని హార్మోన్లను సమతుల్యం చేసి, నెలసరిని క్రమబద్ధం చేయడంలో సహాయపడుతుంది. పచ్చి బొప్పాయి కాలేయాన్ని శుభ్రంగా ఉంచడంలో కూడా సహాయపడుతుంది. ఇది శరీరం నుంచి విష పదార్థాలను బయటకు పంపించి, శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. అందువల్ల పచ్చి బొప్పాయి కేవలం ఒక సాధారణ పండు మాత్రమే కాదు ఇది అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. దీనిని సరైన పరిమాణంలో క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల జీర్ణక్రియ, చర్మం, బరువు తగ్గించడం వంటి మొత్తం ఆరోగ్యంపై సానుకూల ప్రభావం ఉంటుంది.

పొటాషియం పచ్చి బొప్పాయిలోని పోషకాల విషయానికి వస్తే పండిన బొప్పాయి కంటే పచ్చి బొప్పాయిలో పొటాషియం అధికంగా ఉంటుంది. నిజానికి బొప్పాయి మొక్క వేర్ల అభివృద్ధికి పొటాషియం చాలా ముఖ్యం. అందుకే పచ్చి కాయలలో ఇది ఎక్కువగా ఉంటుంది. అయితే, పండే ప్రక్రియలో పొటాషియం స్థాయి మారుతుంది. కానీ పండిన పండు ఇతర విటమిన్లతో సమృద్ధిగా ఉంటుంది.

## పాకిస్థాన్ కు విదేశీ ప్లేయర్లు షాక్

2026 :పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ఆశలపై నీళ్లు చల్లుతూ పాకిస్థాన్ సూపర్ లీగ్ ప్రారంభానికి ముందే విదేశీ ఆటగాళ్లు వరుసగా హ్యాండిస్తున్నారు. మార్చి 26న పీఎస్ఎల్ 11వ సీజన్ ప్రారంభం కానుండగా.. కేవలం రెండు రోజుల వ్యవధిలో అంటే మార్చి 28న ఐపీఎల్ 19వ సీజన్ మొదలవుతోంది. ఈ నేపథ్యంలో మెరుగైన ఆఫర్లు, వ్యక్తిగత కారణాలతో ఏకంగా 8 మంది స్టార్ విదేశీ ప్లేయర్లు లీగ్ నుంచి తప్పుకోవడం పాకిస్థాన్ క్రికెట్‌కు పెద్ద అవమానంగా మారింది. ఐపీఎల్‌తో పోటీ పడాలనుకున్న పీసీబీకి ఇప్పుడు ఉన్న ఆటగాళ్లను కాపాడుకోవడమే గగనమైపోతోంది.

పీఎస్ఎల్ వదిలేసిన ఆ 8 మంది వీరులు వీరే

పీఎస్ఎల్ 11వ సీజన్ నుంచి తప్పుకున్న వారిలో అత్యంత కీలకమైన పేరు ఆస్ట్రేలియా యువ సంచలనం జేక్ ఫ్రేజర్-మెక్‌గుర్క్. రావల్పిండి పిండీస్ తరపున ఆడాల్సిన ఆయన వ్యక్తిగత కారణాలంటూ తప్పుకున్నారు. అలాగే క్వెట్టా గ్లాడియేటర్స్ స్టార్ స్పెన్సర్ జాన్సన్ కూడా లీగ్‌కు నో చెప్పారు. వెస్టిండీస్ ఆటగాళ్లు జాన్సన్ చార్లెస్, గుడాకేష్ మోటి కూడా పీఎస్ఎల్ నుంచి వైదొలిగారు. వీరే కాకుండా ఇంగ్లాండ్ పేసర్ టైమల్ మిల్స్, జింబాబ్వే బౌలర్ బ్లెస్సింగ్ ముజారబానీ, ఆఫ్ఘనిస్తాన్ స్టార్ రహ్మానుల్లా గుర్బాజ్, సౌతాఫ్రికాకు చెందిన ఒట్నీల్ బార్ట్‌మన్ కూడా ఈ జాబితాలో ఉన్నారు.

ఐపీఎల్ ఆఫర్లే ప్రధాన కారణమా?

ఆటగాళ్లు పీఎస్ఎల్ వదిలేయడానికి ప్రధాన కారణం ఐపీఎల్ 2026. పీఎస్ఎల్ లో ఇచ్చే రెమ్యూనరేషన్ కంటే ఐపీఎల్ లో రీప్లేస్‌మెంట్ ప్లేయర్‌గా వెళ్లినా భారీగా డబ్బు వస్తుంది. ఉదాహరణకు, బ్లెస్సింగ్ ముజారబానీ కేకేఆర్ లో చేరగా, దాసున్ షనక రాజస్థాన్ రాయల్స్ పిలుపు కోసం ఎదురుచూస్తున్నారు. ఐపీఎల్ ఫ్రాంచైజీల నుండి పిలుపు రావడంతో చాలా మంది ఆటగాళ్లు పీఎస్ఎల్ ఒప్పందాలను పక్కన పెట్టేస్తున్నారు. దీనివల్ల పీఎస్ఎల్ లో స్టార్ పవర్ తగ్గిపోతోందని పాక్ క్రికెట్ వర్గాలు ఆందోళన చెందుతున్నాయి.

పీసీబీ చైర్మన్ మొహ్సిన్ నఖ్వీ సీరియస్ ఆటగాళ్లు ఇలా అర్ధాంతరంగా తప్పుకోవడంపై పీసీబీ చైర్మన్ మొహ్సిన్ నఖ్వీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒప్పందాన్ని ఉల్లంఘించి ఐపీఎల్ వైపు వెళ్తున్న ఆటగాళ్లపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. గతంలో కోర్బిన్ బాష్ అనే ఆటగాడిపై తీసుకున్న చర్యలనే ఇప్పుడు కూడా అమలు చేస్తామని చెప్పారు. అయితే, ఆటగాళ్లు మాత్రం పీసీబీ బెదిరింపులను ఏమాత్రం పట్టించుకోవడం లేదు. పాకిస్థాన్-ఆఫ్ఘనిస్తాన్ సరిహద్దుల్లో ఉద్రిక్తతలు కూడా విదేశీ ప్లేయర్ల భయాందోళనలకు ఒక కారణమని సమాచారం.

ఖైదీల్లాంటి భద్రత.. స్టేడియాల్లో ఫ్యాన్స్ లేరు మరోవైపు, పీఎస్ఎల్ 2026 మ్యాచ్‌లను క్లోజ్డ్ డోర్స్ (ప్రేక్షకులు లేకుండా) నిర్వహించాలని పీసీబీ భావిస్తోంది. దేశంలో నెలకొన్న ఇంధన సంక్షోభం, భద్రతా కారణాల దృష్ట్యా కేవలం కరాచీ, లాహోర్ వేదికలకే మ్యాచ్‌లను పరిమితం చేశారు. ఆటగాళ్లకు దేశాధినేతలకు ఇచ్చే స్థాయి భద్రత కల్పిస్తామని చెబుతున్నా.. విదేశీ ప్లేయర్లు మాత్రం పాకిస్థాన్ వెళ్లడానికి మొగ్గు చూపడం లేదు. ఒకవైపు ఐపీఎల్ గ్లామర్, మరోవైపు పాక్ లోని అస్థిర పరిస్థితుల మధ్య పీఎస్ఎల్ ఉనికి ప్రశ్నార్థకంగా మారింది.




## ఆరో ట్రోఫీ మనదే..

రణరంగం మొదలవ్వడానికి కౌంట్‌డౌన్ ప్రారంభమైంది. ఐదుసార్లు ఛాంపియన్‌గా నిలిచిన ముంబై ఇండియన్స్ ఈసారి ఎలాగైనా ఆరో ట్రోఫీని ముద్దాడాలనే కసితో ఉంది. మార్చి 29న వాంఖడే స్టేడియం వేదికగా కోల్‌కతా నైట్ రైడర్స్‌తో తలపడటం ద్వారా ముంబై తన ప్రయాణాన్ని మొదలుపెట్టనుంది. ఈ మెగా టోర్నీ ప్రారంభానికి ముందు ముంబై ఇండియన్స్ ఫ్రాంచైజీ తమ ఆటగాళ్ల కోసం ప్రత్యేకంగా ద మిక్స్ అనే బాండింగ్ ప్రోగ్రామ్‌ను నిర్వహించింది. ఈ వేడుకలో హిట్ మ్యాన్ రోహిత్ శర్మ ఫ్యాన్స్‌కు అదిరిపోయే ప్రామిస్ చేశాడు. ముంబైలోని జియో వరల్డ్ గార్డెన్‌లో శనివారం రాత్రి ముంబై ఇండియన్స్ జట్టు తమ ఆటగాళ్లు, కోచ్‌లు, మేనేజ్‌మెంట్ కోసం ద మిక్స్ పేరుతో ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ వేడుకకు రోహిత్ శర్మ తన గారాల పట్టి సమైరాతో కలిసి రాగా, కెప్టెన్ హార్దిక్ పాండ్యా తన గర్ల్ ఫ్రెండ్ మాహికా శర్మతో కలిసి సందడి చేశారు. ఈ సందర్భంగా రోహిత్ శర్మ అభిమానులను ఉద్దేశించి మాట్లాడుతూ.. "మేమంతా కలిసి ఈసారి ఆరో ట్రోఫీని ముంబైకి తీసుకురావడానికి శాయశక్తులా ప్రయత్నిస్తాం" అని మాటిచ్చాడు. రోహిత్ నోట ఈ మాట రావడంతో ఎంఐ ఫ్యాన్స్ ఖుషీ అవుతున్నారు. ముంబై ఇండియన్స్ జట్టుకు గత కొన్ని ఏళ్లుగా ఆశించిన ఫలితాలు రావడం లేదు. 2020లో ఐదోసారి ఛాంపియన్‌గా నిలిచిన తర్వాత ఆ జట్టు కనీసం ఫైనల్‌కు కూడా చేరలేకపోయింది. ముఖ్యంగా 2024 సీజన్‌లో పాయింట్ల పట్టికలో అట్టడుగు స్థానంలో నిలిచి అభిమానులను నిరాశపరిచింది. హార్దిక్ పాండ్యా కెప్టెన్సీపై గతంలో విమర్శలు వచ్చినప్పటికీ, ఈసారి జట్టులో గట్టి బాండింగ్ కనిపిస్తోంది. సీనియర్ ఆటగాళ్లు, యువ రక్తం కలిసి జట్టును విజయపథంలో నడిపించాలని కృత నిశ్చయంతో ఉన్నారు. ఈ సీజన్‌లో ముంబై ఇండియన్స్ బ్యాటింగ్ లైనప్ చూస్తుంటే ప్రత్యర్థి బౌలర్లకు వణుకు పుట్టడం ఖాయం. రోహిత్ శర్మతో పాటు స్టార్ బ్యాటర్ సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, కెప్టెన్ హార్దిక్ పాండ్యా ఫినిషర్లుగా ఉన్నారు. వీరితో పాటు క్వింటన్ డికాక్, రేయాన్ రికెల్టన్ వంటి విధ్వంసకర విదేశీ ఆటగాళ్లు తోడవ్వడంతో ముంబై బ్యాటింగ్ లైనప్ అత్యంత బలంగా కనిపిస్తోంది. బౌలింగ్‌లో కూడా బుమ్రా వంటి యోధుడు ఉండటం జట్టుకు పెద్ద ప్లస్ పాయింట్.



Published & Owned by katikala Vara Prasad, Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.AP-522006.published at D.no465 Le out no2,Dodleru Road.Ysr Jaganna colony,Krosuru,Guntur AP-522410, Chief Editor Katikala Vara Prasad Reg No's: RNI APTEL/2015/62250, APTEL/25/A2478 & APTEL/25/A2844,APTEL/25/A2843, Ph:9849707349 .
email:kvp6858@gmail.com, website :www.crimecounter.In